# విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA
Telugu News Paper

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక
నిజం మా నైజం


పంచాంగం - 13 మార్చి 2026 - శుక్రవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
ఉత్తరాయణం - శిశిర ఋతువు
ఫాల్గుణ మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:33
సూర్యాస్తమయం - సా. 6:20
తిథి - చవితి రా. 7:21 వరకు
తరువాత పంచమి
సంస్కృత వారం - స్థిర వాసరః
నక్షత్రం - చిత్తా ఉ. 11:12 వరకు
తరువాత స్వాతి
యోగం - వృద్ధి ఉ. 6:48 వరకు
కరణం - భాలవ రా. 7:21 వరకు, భాలవ రా. 7:21 వరకు
వర్జ్యం - సా. 5:23 నుండి రా. 7:08 వరకు
దుర్ముహూర్తం - ఉ. 8:08 నుండి ఉ. 8:55 వరకు
రాహుకాలం - ఉ. 9:30 నుండి ఉ. 10:58 వరకు
యమగండం - మ. 1:55 నుండి మ. 3:23 వరకు
గుళికాకాలం - ఉ. 6:33 నుండి ఉ. 8:02 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:57 నుండి తె. 5:45 వరకు
అమృత ఘడియలు - తె. 3:53 నుండి తె. 5:38 వరకు
అభిజిత్ ముహూర్తం - మ. 12:03 నుండి మ. 12:50 వరకు


సంపుటి: 3 సంచిక: 160 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ శుక్రవారం, మార్చి 13 2026 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే...


అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం
ఇరాన్ విషయంలో దుందుడుకు
చర్యలు అంగీకరించం
ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
పరస్పరదాడులతో కొననసాగుతున్న ఉద్రిక్తతలు
రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు



2లో

## హార్ముజ్ జలసంధి మూసే ఉంచుతాం

అమెరికాపై ప్రతీకార
దాడులు ఆగవు
పొరుగుదేశాలు అమెరికా
స్థావరాలు మూసేయాలి
ఇరాన్ కొత్తనేత మొజ్తాబా
ఖమేనీ తొలి ప్రకటన
ప్రసారం చేసిన
ఇరాన్ టెలివిజన్



2లో

## యుద్ధ సంక్షోభంలో భారత్ తొలి విజయం

హర్మ్యూజ్ జలసంధి నుంచి
భారత్‌కు చమురు నౌక
క్షేమంగా ముంబై తీరం
చేరుకున్నషెన్‌లాంగ్
ఇరాన్ పరోక్ష మద్దతుతో
తొలి నౌక రాక



వివరాలు 2లో

### త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో

## పోలీస్ శాఖ పాత్ర కీలకం

పోలీస్ శాఖలో దశలవారీగా
ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కి రూరల్
అగ్రి రీజియన్ పై దృష్టి
ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ
సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,మార్చి 12 :** 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా రాష్ట్రం ముందుకు పోతున్న క్రమంలో ఈ లక్ష్యసాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొదట హోంశాఖ తదుపరి మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుతో కలిసి పరిశ్రమలు, ఐటీ శాఖల ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద సంఖ్యలో పెట్టుబడిదారులు వస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కీలకం అన్నారు. ఈ అంశంలో ఏ చిన్న పొరపాటుకు హోంశాఖ అధికారులు, సిబ్బంది అవకాశం ఇవ్వరాదని, ప్రతి కదలిక మీ కనుసన్నల్లో ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ క్రమంలో హోంశాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ నగరం ప్రపంచంలో మేటి నగరంగా ఎదుగుతున్న క్రమంలో వేగంగా పలు సంస్కరణలు చేపడుతున్నామని ఇందులో భాగంగా పోలీస్ మిగతా2లో...

## యాదాద్రీశుడిని దర్శించుకున్న గవర్నర్



గవర్నర్ శుక్లా దంపతులకు ఘన స్వాగతం
దర్శనం చేయించి, వేదాశీర్వచనం ఇచ్చిన పండితులు

**యాదాద్రి,మార్చి 12 :** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. మిగతా2లో...





## స్పీకర్ నిర్ణయమే ఫైనల్..

బిఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు క్లోజ్
స్పీకర్ నిర్ణయంతో ఏకీభవించిన సుప్రీం
తదుపరి విచారణ అవసరం లేదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,మార్చి 12 :** తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు విచారణ ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసు విచారణను గురువారం నాడు సుప్రీంకోర్టు ముగించింది.
మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాలకు ఎండల నుంచి రిలీఫ్..

- తెలంగాణ, ఏపీకి వర్ష సూచన



2లో

## హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి 12 :** నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మిగతా2లో...



## 14 నుంచి పదోతరగతి పరీక్షలు

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
సకాలంలో సెంటర్లకు చేరుకోవాలని సూచన
ఐదు నిముషాల ఆలస్యానికి అనుమతి



**హైదరాబాద్,మార్చి 12 :** పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 14 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు అధికారులు సకల ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షలు శనివారం ప్రారంభమై.. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్షలు ప్రారంభం అవుతాయి. సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. అయితే పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తారు. ఆ తర్వాత వచ్చే వారిని అస్సలు అనుమతించబోరు. అంటే ఉదయం 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను పరీక్షకు అనుమతించబోరు. విద్యార్థులు మిగతా2లో...

## 16 నుంచి ఒంటిపూట బడులు

- ఉత్తర్వులు జారీచేసిన విద్యాశాఖ




**హైదరాబాద్,మార్చి 12 :** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు మార్చి 16 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు నిర్వహించనున్నట్లు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు తరగతులు జరుగు తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో

మిగతా2లో...

## తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత

- నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మార్చి 12 :** తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల కొరత వాస్తవమేనని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిత్యం సరఫరా అవుతున్న వంట గ్యాస్ సిలిండర్లలో దాదాపు 86 శాతం డొమెస్టిక్ కనెక్షన్లేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే మిగిలిన 14 శాతం మాత్రమే కమర్షియల్ అని వివరించారు. ప్రస్తుతానికి డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి కొరత లేదని తమ శాఖ అధికారులు వెల్లడించారని చెప్పారు. కానీ కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో మాత్రం కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నది వాస్తవమని తెలిపారు. రాష్ట్రంలో వంట గ్యాస్ తాజా పరిస్థితిపై చర్చించేందుకే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు, మిగతా2లో...



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# మావోయిస్టుల దారెటు : రాజకీయాల్లోకి వస్తారా వస్తే ఏ పార్టీ వైపు నిలబడతారు



**హైదరాబాద్ :** దేశంలో మావోయిస్టుల ఉనికి ఇక ప్రశ్నార్థకమేనా? ఇదివరకు జరిగిన అగ్ర నేతల లొంగుబాటుతో అవుననే సమాధానం వస్తోంది. ఇప్పటికే అగ్ర నేత దేవ్‌జీ లొంగిపోగా, 50 ఏళ్ల దండకారణ్యంలో మగ్గిన గణపతి త్వరలో లొంగిపోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ లొంగుబాటుతో ఇక నక్సల్స్ కథ ముగిసినట్లేనా? దేశంలో తాడిత పీడిత ప్రజల కోసం ఆవిర్భవించిన మావోయిస్టు పార్టీ దాదాపు అర్ధ శతాబ్దం ప్రజల పక్షాన నిలిచింది. దొరలు, పెత్తందారుల రాక్షసత్వానికి నలిగిపో యిన బాధకు గురైన బడుగు బలహీన వర్గాలు, విద్యావంతులు, మేధావులు, యువత అడవి బాట పట్టారు. గిరిజనులు, ఆది వాసీలు నిరుపేదలకు రక్షణగా తుపాకులతో పహారా కాశారు. తమ జీవితాలను త్యాగం చేసి, ఎంతో మంది పేద ప్రజల జీవి తాల్లో వెలుగులు నింపారు. పేద ప్రజలను పట్టి పీడిస్తున్న దోపిడీ పెత్తందారుల నుంచి విముక్తి కల్పిస్తూ అనేక మిలిటెంట్ ఉద్య మాలు చేశారు. ఈ ఉద్యమాల్లో ఎన్?కౌంటర్ల పేరుతో వేలాది మంది అమరులయ్యారు.మావోయిస్టుల ఉనికి ప్రమాదంలో : నానాటికీ పెరిగిపోతున్న సాంకేతికత, మారిపోతున్న నాగరికత మావోయిస్టు ఉద్యమంపై తీవ్ర ప్రభావం చూపింది. దండకారణ్యం అబూజ్‌మడ్ అడవుల్లో తల దాచుకున్న మావోయిస్టులకు శాస్త్ర పరిజ్ఞానం యమపాశంగా మారింది. ఒక వైపు అంతరించిపోతున్న అడవులు, పెరిగిపోయిన సాంకేతికత, ప్రజల నుంచి ఆశించినంత ఆదరణ లేకపోవడంతో మావోయిస్టు ఉనికి ప్రమాదంలో పడింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మావోయి స్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కగార్?కు తెరలే పింది. దేశంలో నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలు అయిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర అడవుల్లో కేంద్ర బలగాలు సాంకేతికతను ఉపయోగించి మావోయిస్టుల ఏరివే తను లక్ష్యంగా పెట్టుకున్నాయి.జన జీవన స్రవంతిలో కలిసిపో తున్న మావోయిస్టులు : కేంద్ర బలగాలు అడవిలోకి వెళ్లి క్యాం పులు ఏర్పాటు చేసుకుని, ఎన్‌కౌంటర్ల పేరుతో వేలాది మందిని తుద ముట్టించింది. ఒకవైపు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం ప్రతీకా ర చర్యలు, మరోవైపు ప్రజల నుంచి ఆదరణ కరవు, అడవులు అంతరించిపోతుండటం మావోయిస్టులను ఆలోచనలో పడేశా యి. ప్రజల్లో స్వార్థ ప్రయోజనాలు పెరిగినందున, అడవిని వీడి జనం బాట పట్టాలని మావోయిస్టు కేంద్ర కమిటీలో తీవ్ర చర్చ జరిగింది. దీనిని కొంత మంది స్వాగతించగా, మరికొంత మంది వ్యతిరేకించారు. తాజా పరిణామాల నేపథ్యంలో వేలాది మంది మావోయిస్టులు లొంగిపోయారు. మల్లోజుల వేణుగోపాల చారి, దేవ్ జీ లాంటి అగ్ర నేతలు లొంగిపోగా, హిడ్మా ఎన్?కౌంటర్? పేరుతో హతం అవడంతో అడవుల్లోని అన్నలు ఆయుధం వీడి ఓటు అనే వజ్రాయుధంలో బుద్ధి చెప్పాలని సంకల్పించి పెద్ద ఎత్తున జన జీవన స్రవంతిలో కలిసిపోయారు.గణపతి లొంగిపోతే ఉద్యమం ముగిసినట్లేనా: మావోయిస్ట్ పార్టీ ఉద్యమ అగ్రనేత గణపతి సైతం తొందరలోనే దిల్లీలో లొంగిపోనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక గణపతి లొంగుబాటుతో మావోయిస్టు ఉద్యమం ముగిసినట్లేనని రాజకీ య వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ ఉద్యమాన్ని నడిపించిన కీలక నేతలు, వేలాది మంది లొంగిపోయిన మావోయిస్టులు ప్రజా స్వామ్య పద్ధతిలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. అయితే మాతృ పార్టీ అయిన సీపీఐలో చేరాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల వేదిక నుంచి పిలుపునిచ్చారు. వారందరినీ కలిసికట్టుగా అందరం కూర్చొని నిర్ణయాలు తీసుకుని ప్రజల పక్షాన పోరాటం చేద్దామని సూచించారు. మరోవైపు ఇప్పటికే సీఎం రేవంత్?రెడ్డి దేవ్?జీ లాంటి అగ్ర నేతలతో రాజకీయ ఎజెండాతో భేటీ అయ్యారు.మాజీ మావో యిస్టులు భేటీ : కాంగ్రెస్‌లో చేరాలనుకునే లొంగిపోయిన మావో యిస్టులు పీసీసీ చీఫ్?ను సంప్రదించాలని కోరారు. మావోయిస్టు ఉద్యమాన్ని అర్ధ శతాబ్దం పాటు నడిపిన అగ్ర నాయకులు అత్యంత విద్యావంతులు, మేధావులు కావడం, నిస్వార్థ ప్రయో జనాలు కలిగి ఉండటం తమ పార్టీకి బలం చేకూరుతుందని రాజకీయ పార్టీలు అంతర్గతంగా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తంగా లొంగిపోయిన మావోయిస్టులు రాజకీయాల్లోకి వస్తారా వస్తే మాతృ పార్టీ అయిన సీపీఐలో చేరతారా లేక కొత్త పార్టీ ఏమైనా పెడతారా వేచి చూడాలి.

# ట్రంప్‌నకు.. మోదీ ఎందుకు భయపడుతున్నారు: ఎంపీ చామల




**ఢిల్లీ, మార్చి 12 :** ఎల్పీజీ సిలిండర్ ధరల పెరుగుదల, కొరతపై పార్లమెంట్ మకర్ ద్వార్ వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. కట్టెల పొయ్యిలు, వంట పాత్రలు, ఎల్పీజీ సిలిండర్ల పోస్టర్లతో నిరసనకు దిగారు. విపక్షాల ఆందోళనలో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, ఇండియా కూటమి ఎంపీలు పాల్గొన్నారు. ఈ ధర్నాలో కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి (పాల్గొని ప్రసంగించారు. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరతపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. పశ్చిమాసియా దేశాల్లో జరుగుతున్న యుద్ధంపై పార్లమెంట్‌లో ఎందుకు చర్చించడం లేదని నిలదీశారు.ఎల్పీజీ సమస్యను పరిష్కరించాలి..ఎల్పీజీ సమస్యను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. 18వ లోక్‌సభలో కేంద్రప్రభుత్వం వాస్తవాలు మాట్లాడనీయడం లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం మోదీ ప్రభుత్వ అజెండాగా మారిందని ఆగ్రహించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడే మాటలను నరేంద్రమోదీ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ట్రంప్ చర్యలను మోదీ ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ట్రంప్‌నకు మోదీ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదని అన్నారు. పశ్చిమాసియా దేశాల్లో యుద్ధ పరిస్థితులు, ప్రభావంపై ప్రధాని నరేంద్రమోదీ పార్లమెంట్‌లో మాట్లాడాలని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల సెకండ్ లిస్ట్ మంత్రి కీలక ప్రకటన



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద సొంత స్థలం ఉండి ఇండ్లు నిర్మించుకునే పేదలకు రూ.5 లక్షల సాయం అందిస్తున్నారు. మట్నత్తం 4 విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3500 చొప్పున మట్నత్తం 4 లక్షల ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. తాజాగా రెండో విడతపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ నెలలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేస్తామని లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి లబ్ధిదారుడుకి బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకుం టున్నామ న్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో ఓ నిరుపేదకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ధర్మపురి నియోజకవర్గంలో మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొన్ని సాంకేతిక సమస్యలతో పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ బిల్లులు రావడంలేదని సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికీ బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

# టీజీపీఎస్సీ కొత్త రూల్ - ఇకపై ఓటీఆర్ అప్డేట్‌కు ఏడాదికి రెండుసార్లే ఛాన్స్

ప్రభుత్వ కొలువుల నియామక ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు టీజీపీఎస్సీ(తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్) ఓ కీలక సంస్కరణను చేపట్టింది. టీజీపీఎస్సీ వద్ద అందుబాటులో ఉన్న ఓటీఆర్ వివరాలు, అందులోని అర్హత ఆధారంగా రానున్న నోటిఫికేషన్లకు అర్హత కల్పించనుంది. ఇకపై సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే వన్‌టైం రిజిస్ట్రేషన్ సవరణలకు అవకాశం ఇవ్వనుంది. ఆరు నెలలకు ఓసారి అంటే జనవరి, జూన్? నెలల్లో వారం లేదా 10 రోజులు అవకాశమిచ్చి, అప్పటికి అదనంగా పొందినటువంటి విద్యార్హతల వివరాలు పొందేందుకు వెసులుబాటు కల్పిస్తుంది.దరఖాస్తులో కీలకమైన వన్‌టైం రిజిస్ట్రేషన్ చేసుకున్న 31.56 లక్షల మంది ఉంటే కేవలం 10 శాతం అంటే 3 లక్షల మంది ఓటీఆర్‌లో అర్హతలు, ఇతర వివరాలు అప్‌డేట్ చేసుకున్నారని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వర్గాలు తెలిపాయి. అభ్యర్థులంతా తమ ఐడీ సహాయంతో ఈనెల 25వ తేదీ అదనపు అర్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను ఓటీఆర్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని పేర్కొంది. ఎప్పటికప్పుడు ధ్రువీకరణకు అవకాశం : రాష్ట్రంలో టీజీపీఎస్సీ వద్ద ప్రస్తుతం 31.56 లక్షల ఓటీఆర్‌లు ఉన్నాయి. ఇందులో 50 ఏళ్లకు చేరువలో ఉన్నటువంటి అభ్యర్థులు 5 లక్షల మంది ఉన్నారు. వీరంతా ఓటీఆర్‌లో వివరాలు అప్‌లోడ్ చేసినప్పటికీ, వయోపరిమితి సడలింపు ఆధారంగా వారికి అవకాశం ఉంటుంది. లేకుంటే ఈ ఓటీఆర్‌లన్నీ చెల్లుబాటయ్యేలా ఉండవు. అలాంటి వారిని తీసివేస్తే ప్రస్తుతం 25 లక్షల మంది ఉంటారని అంచనా. గత రెండేళ్లలో కొత్తగా ఉద్యోగార్థులైన అభ్యర్థులు 2 లక్షల వరకు ఉంటారని తెలుస్తోంది. వీరంతా ఇప్పుడు విద్యార్హతలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.తప్పుడు ధ్రువీకరణతో చేస్తే ఓటీఆర్ రద్దు : వన్‌టైం రిజిస్ట్రేషన్?లో నమోదు చేసిన క్యాస్ట్?, ఇన్?కం, క్రీమీలేయర్, విద్యార్హతలు తదితర వివరాలన టీజీపీఎస్సీ ముందస్తుగా తనిఖీ చేయిస్తుంది. గతంలో విద్యార్థతలు, వ్యక్తిగత వివరాలు పేర్కొన్నప్పటికీ వాటికి ఆధారాలు సమర్పించాలనే నిబంధన తప్పనిసరిగా లేదు. తాజాగా అభ్యర్థులు వాటిని అప్?లోడ్ చేయాల్సి ఉంటుంది. ఓటీఆర్?లో నమోదు చేసిన విద్యార్హతల ఆధారంగా భవిష్యత్?లో ఏదైనా ఒక నియామక ప్రకటనకు వారు అర్హులా? లేదా ఓటీఆర్? గుర్తిస్తుంది. అందులో ఎంటర్ చేసిన వివరాలు మీసేవ, వర్సిటీలు, సాంకేతిక విద్య, ఉన్నత విద్యామండలి సాయంతో పరిశీలిస్తుంది. ఎవరైనా తప్పుడు ధ్రువీకరణతో నమోదు చేసినట్లు తేలితే వారి ఓటీఆర్‌ను రద్దు చేస్తుంది. దీనివల్ల ఫలితాలు విడుదలయ్యాక ధ్రువపత్రాల పరిశీలన మరింత సలభతరమవుతుందని వెల్లడించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తికావడంతో ఆయా ఉపకులాల వారీగా అభ్యర్థులు ఓటీఆర్‌లో వివరాలివ్వాలని టీజీపీఎస్సీ పేర్కొంది.

# తెలంగాణకు కొత్త పోలీస్ బాస్ - తదుపరి డీజీపీగా సీనియర్ ఐపీఎస్ సీవీ ఆనంద్




**హైదరాబాద్ :** పూర్తి కాలపు డీజీపీ నియామక ప్రక్రియలో కీలక ఘట్టం పూర్తయింది. ఈ పోస్టుకు అర్హత కలిగిన సీనియర్ ఐపీఎస్?లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పంపించిన పేర్లలో నుంచి ముగ్గురిని యూపీఎస్సీ ఖరారు చేసింది. ఈ జాబితాలో 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్, 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా పేర్లు ఉన్నట్లు సమాచారం. సీనియారిటీ, ఇతర అంశాల దృష్ట్యా సీవీ ఆనంద్‌కే డీజీపీగా ఎక్కువ అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ముగ్గురి పేర్లు ఖరారు : రాష్ట్ర పూర్తి స్థాయి పోలీస్ బాస్ నియామకానికి యూపీఎస్సీ నుంచి స్పష్టత వచ్చినట్లు విశ్వసనీయంగా తెలిసింది. రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారుల వివరాలను యూపీఎస్సీకి పంపగా, జాబితాలోని ఐపీఎస్‌లకు సంబంధి ంచిన కాన్ఫిడెన్షియల్ రిపోర్టులపై కమిటీ సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. అనంతరం 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్, 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా పేర్లు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు తుది జాబితాను యూపీఎస్సీ ఒకట్రెండు రోజుల్లో ప్రభుత్వానికి పంపించనుంది. అందులో నుంచి ఒకరిని రాష్ట్ర పూర్తికాలపు డీజీపీగా ప్రభుత్వం ఖరారు చేయనుంది. అనంతరం ఆ నియామకం గురించి యూపీఎస్సీకి సమాచారం అందించనుంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర నూతన పోలీస్? బాస్? ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.సీనియార్టీకి ప్రాధాన్యం దక్కుతుందా?: కేడర్ పరంగా ఈ ముగ్గురిలో సీవీ ఆనంద్ అత్యంత సీనియర్. రాష్ట్రంలో ఏఎస్పీ నుంచి మొదలుకొని డీజీపీ హోదా వరకు పలు స్థానాల్లో సుదీర్ఘ కాలం పనిచేశారు. ఇంతకు ముందు ఆయన హైదరాబాద్? సీపీగానూ చేశారు. ఆ సమయంలో సినిమా పైరసీ చేస్తున్న ముఠాను పట్టుకున్నారు. మరోవైపు ఐబీలో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం కలిగిన ఆప్టే గత సెప్టెంబర్‌లో స్పెషల్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఐబీలోనే ఆయన మరింత ఉన్నత హోదాకు చేరుకునే అవకాశం ఉండడంతో ఆయన తెలంగాణ కేడర్‌లోకి తిరిగి వచ్చే అవకాశం ప్రస్తుతానికి లేనట్లే కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సీవీ ఆనంద్ సీనియారిటీతో పాటు ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఆయన్నే పూర్తికాలపు డీజీపీగా నియమించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత ఇంఛార్జి డీజీపీ శివధర్ రెడ్డి ఏప్రిల్ నెలాఖరుతో పదవీ విరమణ పొందనున్నారు. అనంతరం తదుపరి డీజీపీని నియమించనున్నట్లు తెలుస్తోంది.మూడో పూర్తికాలపు డీజీపీ : పని చేసినా తర్వాత యూపీఎస్సీ ద్వారా 2015 నవంబర్ 13న పూర్తికాలపు డీజీపీగా నియమితులయ్యారు. 2017 నవంబర్ 12 వరకు ఆయన కొనసాగిన అనంతరం తాత్కాలిక డీజీపీగా మహేందర్ రెడ్డి ఆ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన సైతం యూపీఎస్సీ ద్వారా పూర్తికాలపు డీజీపీగా నియమితులై, 2022 డిసెంబర్ వరకు పని చేశారు. వీరిద్దరి తర్వాత పనిచేసిన అంజనీకుమార్, రవిగుప్తా, జితేందర్‌తో పాటు ప్రస్తుత డీజీపీ శివధర్ రెడ్డి తాత్కాలిక ప్రాతిపదికనే డీజీపీలుగా వ్యవహరించారు. తాజాగా నియమితులు కానున్న డీజీపీ తెలంగాణకు మూడో పూర్తి కాలపు డీజీపీగా ఉండనున్నారు. మరి రాష్ట్ర నూతన డీజీపీగా ఎవరు ఎంపికవుతారనేది ఎదురు చూడాల్సిందే.

# రూ. 3,500 నుంచి 4 వేలు



హైదరాబాద్ మహా నగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. ప్యారడైజ్ వద్ద గల నవరతన్ ఎంటర్ప్రైజెస్ (ఇండేన్ గ్యాస్) ఏజెన్సీలో 26వేల డొమెస్టిక్ కనెక్షన్లు, 600 కమర్షియల్ కనెక్షన్లు ఉన్నాయి. గతంలో రోజుకు 500 సిలిండర్లను సప్లయ్ చేస్తుండగా ం 200 మాత్రమే సప్లయ్ చేశారు. బుధవారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి.మూత పడుతున్న హోటల్స్‌కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. మహమ్మద్‌గూడాలో ఓ హోటల్లో సిలిండర్ కొరతతో మూసేస్తున్నట్లు యజమాని ప్రకటించారు. అవసరమైతే అవసరమైతే కట్టెల పొయ్యి మీద వంట చేస్తామని చెప్పారు. పద్మారావునగర్‌లోని టిఫిన్ సెంటర్‌లో కమర్షియల్ సిలిండర్ సరఫరా లేకపోవడంతో హోటల్ మూసివేస్తున్నట్లు నిర్వాహకుడు తెలిపారు. టిఫిన్ సెంటర్ బందు చేసుకోవాల్సి వస్తదేమోనని బొల్లారంలోని స్ట్రీట్ టిఫన్ సెంటర్ యజమాని ఆందోళన చెందారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్‌లో కొన్ని టిఫిన్ సెంటర్లలో గ్యాస్ లేకపోవడంతో మూసేస్తున్నారు. వేల రూపాయలు పెట్టి సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం ఎలా చేస్తామని చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలనీ లో గ్యాస్ కొరతతో హోటల్ మాస్టర్స్ బిర్యానీ మూతపడింది.ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది.డొమెస్టిక్ సిలిండర్ల వినియోగంపలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో టీ షాపులు, బండి వ్యాపారులు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. కొందరూ గృహ వినియోగదారులు 14కిలోల గ్యాస్ సిలిండర్‌ను రూ.1800ల వరకు అమ్ముతున్నారు.దుర్వినియోగం చేస్తే చర్యలువంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

# ప్రధాన జిల్లా కేంద్రాల చుట్టూ రింగు రోడు



**హైదరాబాద్ :** తెలంగాణ జిల్లాలకు మహర్దశ పట్టనుంది. ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటి చుట్టూ రింగు రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రాల్లోకి భారీ వాహనాలు వెళ్లకుండా నియంత్రించడంతో పాటు సరకు రవాణా వాహనాలు వేగంగా వెళ్లేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని చెప్పారు. రోడ్లు -- భవనాల శాఖ పురోగతిపై సీఎం రేవంత్() సంబంధింత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. జాతీయ రహదారులకు రింగు రోడ్లను అనుసంధానించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ - విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే నుంచి నాగార్జునసాగర్ చేరేందుకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపైనా అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన నూతన ఆర్వోబీలు, ఆర్‌యూబీల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బోధనాసుపత్రులు, ఇతర పెద్దాసుపత్రుల నిర్మాణలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇక ప్రభుత్వ శాఖలు ఇకనుంచి తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే కొనుగోలు అధునాతన బస్ టెర్మినల్‌కు స్థలం కేటాయిస్తామని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అదికారులను ఆదేశించారు.

# యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న గవర్నర్



**యాదాద్రి, మార్చి12:** యాదగిరిగుట్టలో కొలువైన శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తెలంగాణ నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దర్శించుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనం కోసం గురువారం ఉదయం యాదగిరిగుట్టకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి గర్భాలయంలో శ్రీస్వామి, అమ్మవార్లకు గవర్నర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతోపాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆ తర్వాత వారికి ఆలయ ఈవో భవానీ శంకర్ శ్రీ స్వామివారి జ్ఞాపికతోపాటు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. గవర్నర్ రాక సందర్భంగా యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారుతెలంగాణ నూతన గవర్నర్‌గా శివ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్ లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్‌గా ప్రతాప్ శుక్లా చేత తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారం చేయించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు డిస్పోజ్



**హైదరాబాద్ :** తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసు ఎట్టకేలకు ముగిసింది. రాష్ట్ర రాజకీయాల్లో కొన్నిరోజులుగా తీవ్ర కలకలం రేపిన ఈ కేసును గురువారం నాడు సుప్రీం కోర్టు డిస్పోజ్ చేసింది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని చెప్పినా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ నేడు విచారణకు రాగా.. సర్వోన్నత న్యాయస్థానం డిస్పోజ్ చేసింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం.. సుదీర్ఘ విచారణ అనంతరం నేడు తుది తీర్పు వెలువరించింది. ఈ కేసును జస్టిస్ సంజయ్ కరోల్,జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించగా.. స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే విచారణ జరిపి, తగిన నిర్ణయం తీసుకున్నారని ఆయన కోర్టుకు వివరించారు. దీంతో ఈ సమస్య సభాపతి కార్యాలయంలోనే ముగిసిందన్నారు.

## విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్కో ఆల్‌టైమ్ రికార్డ్



**అమరావతి, మార్చి 12 :** విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ జెన్కో జీవితకాల రికార్డు సృష్టించిందని ఆంధ్రప్రదేశ్ విద్యుత్, ఇంధన శాఖల మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ( వ్యాఖ్యానించారు. 6101 మెగావాట్లతో జీవితకాల రికార్డు స్థాయిలో ఏపీ జెన్కో ఉత్పత్తి సాధించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ సచివాలయంలో ఆయన మీడియ ాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు సలహా లు, సూచనలతోనే ఈ రికార్డు సాధ్యమైందని ఉద్ఘాటించారు.నైపుణ్యం, కృషితోనే ఈ రికార్డు..ఇంజినీర్లు, అధికారుల అంకితభావం, నైపుణ్యం, కృషితోనే ఈ రికార్డు నమోదైందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వేసవి విద్యుత్ డిమాండ్ అందుకునేందుకు అధిక స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగించడం కీలకమని చెప్పుకొచ్చారు. గృహ, పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు నిరంతరాయ విద్యుత్ సరఫరాయే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భవిష్యత్తు విద్యుత్ డిమాండ్‌ను అందుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి విద్యుత్ కొనుగోలు చేసేందుకు వైసీపీ హయాంలో ఏపీ జెన్కోని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో అడ్డగోలుగా తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్లు భారం వేశారని ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ట్రూ డౌన్ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

## ఏపీలో ఉద్యోగులకు శుభవార్త.. 2 నెలల పితృత్వ సెలవు, వెల్‌నెస్ లీవ్ పేరుతో 15 రోజులు సెలవు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ కోసం కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల సమాన భాగస్వామ్యం, ఉద్యోగాలు చేసే మహిళల ఇబ్బందులు తొలగించే దిశగా సరికొత్త ఆలోచన చేసింది. ఉద్యోగులకు మూడో సంతానం నుంచి రెండు నెలల పితృత్వ సెలవులు ప్రయోగాత్మకంగా ఇవ్వనుంది. ఈ మేరకు అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా వృద్ధిరేటు తగ్గుతోందని.. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు కొన్ని కార్యక్రమాలను అమలు చేయబోతున్నట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. 50 మందికి పైగా మహిళా ఉద్యోగులున్న చోట వీటిని ప్లాన్ చేయనున్నారు. మహిళల కోసం పింక్ టాయిలెట్లు, షీ క్యాబ్స్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే ఏపీ ప్రభుత్వం 23 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ మంజూరు చేసింది. విశాఖపట్నంలో మూడు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్‌ను కూడా నిర్మిస్తోంది.. వీటి కోసం రూ.172 కోట్లు ఖర్చు చేస్తోంది.




రాబోయే రోజుల్లో లక్ష పట్టణ జనాభాకు కనీసం ఒక ఉమెన్స్ హాస్టల్ ఉండాలంటున్నారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతి నాలుగో శనివారం ఆరోగ్య ఆంధ్ర ప్రజా వేదిక నిర్వహిస్తారు. ప్రతి కుటుంబానికి సమగ్ర ఆరోగ్య బీమా, సంజీవనిని అమలు చేస్తున్నారు.అలాగే రాష్ట్రంలో సంతాన లేమికి రాయితీ వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంతానపరంగా ఇబ్బందిపడుతున్న దంపతులకు ఐవీఎఫ్ సేవలకు రాయితీ అందిస్తారు. రాష్ట్రంలో రెండో సంతానం నుంచి రూ.25 వేల ప్రోత్సాహం కూడా అందించనున్నారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం సీ సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని భావిస్తోంది. ప్రస్తుతం 67.5శాతం ఉండగా.. దానిని 40శాతం కంటే తగ్గించాలని టార్గెట్ పెట్టుకున్నారు. 50 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణకు రెండేళ్ల ముందు వెల్‌నెస్ లీవ్ పేరుతో రూ.50 వేల వరకు ఆరోగ్య ప్రయోజనం చేకూర్చనున్నారు. వీరికి 15 రోజుల పాటూ సెలవు కూడా మంజూరు చేయనున్నారు. ఈ విరామ సమయంలో వారు పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని చూసుకునేందుకు అవకాశం ఉంటుంది.

## అన్నదాతలకు గుడ్ న్యూస్ ఆ నిధుల విడుదలపై సీఎం ప్రకటన

**అమరావతి, మార్చి 12 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండోరోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో జరిగింది.ఈ కాన్ఫరెన్సులో సూపర్ సిక్స్, సంక్షేమ పథకాల అమలుపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్దిదారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాల పారదర్శకతతో అమలుకు, ఓనర్‌షిప్ తీసుకునేందుకు సంక్షేమ లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.పథకాల గురించి లబ్దిదారులకు తెలియాలి..సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. లబ్దిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ధి కలిగిందో తెలియజేయాలన్నారు. ఏ కుటుంబానికి ఏం లబ్ధి కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం




అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్ధిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్ధిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయంబర్స్ చేసిందని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తాం..అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5 కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతీ ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతీ ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలి..సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ. 9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## గ్యాస్ సంక్షోభం.. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్



**అమరావతి, మార్చి 12:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్యాస్ సంక్షోభం ముదురుతోంది. ప్యానిక్ బుకింగ్‌తో సర్వర్లు డౌన్ అవుతున్నాయని ఆయిల్ కంపెనీల నిర్వాహకులు చెబుతున్నారు. ఇండేన్ గ్యాస్ ఐవీఆర్ఎస్(వాట్సాప్ లు బుకింగ్ పని చేయడం లేదు. అప్పుడప్పుడు భారత్,ా గ్యాస్ ఐవీఆర్ఎస్, వాట్సాప్ బుకింగ్‌లు పని చేయట్లేదు.దీనితో గ్యాస్ డీలర్ల వద్దకు వినియోగదారులు పరుగులు తీస్తున్నారు. ఏపీలో కోటి 55 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. బ్యాక్ లాగ్ తగ్గించుకునేందుకు ఆయిల్ కంపెనీలు ఇలా చేస్తున్నాయని వినియోగదారులు తెలిపారు. వినియోగదారుల మొబైల్‌కు ఓటీపీ () వస్తేనే డెలివరీ ఇవ్వాలని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లపై ఆయా కంపెనీలు ఆంక్షలు విధించాయి. గ్యాస్ దుర్వినియోగం గాకుండా వినియోగదారుల మొబైల్ నుంచి ఓటీపీ () తీసకుంటున్నామని ఆయిల్ కంపెనీల అధికారులు చెబుతున్నారు.రోజు వారి బుకింగ్‌ల కంటే నిన్న(బుధవారం) ఒక్కరోజే మూడు రెట్లు అధికంగా బుకింగ్‌లు జరిగాయని ప్రభుత్వ అధికారులు తెలిపారు. గృహ అవసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ప్యానిక్ బుకింగ్‌తోనే ఈ సమస్య వస్తోందని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలోనే కమర్షియల్ సిలెండర్‌ల సరఫరాను సగానికి పైగా ఆయిల్ కంపెనీలు తగ్గించాయి. హాస్టల్స్, ఆస్పత్రుల వంటి అత్యవసర సర్వీసులకే ఇవ్వాలని ఆయిల్ కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. కేంద్రప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలను తాము అమలు చేస్తున్నామని కంపెనీలు చెబుతున్నాయి.

## 350 ఎలక్ట్రిక్ బస్సులకు గ్రీన్‌సిగ్నల్

**తిరుపతి:** కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు 350ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాయి. మంగళం 1, 2 డిపోలుగా విభజించి 50చొప్పున బస్సుల నిర్వహణ బాధ్యతలను వేర్వేరు ప్రైవేట్ సంస్థలకు అప్పగించనున్నారు. తొలివిడతగా నాలుగునెలల్లో 50 ఈకా ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. వీటికి పినాకిల్ ఈ–మొబిలిటీ సంస్థ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. తాజాగా మంగళం డిపోకే మరో 50బస్సులు కేటాయించడంతో ఆ డిపో పూర్తిగా



గ్రీన్‌ఫీల్డ్‌గా మారనుంది. దాంతో బస్సుల కొనుగోలు, మౌలికసదుపాయాల ఏర్పాట్లకు నిధుల కేటాయింపుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం భరిస్తాయి.ఈ క్రమంలో మంగళం డిపో నిర్వహణ బాధ్యతల నుంచి ఆర్టీసీ పూర్తిగా విరమించుకున్నట్లే. కాగా మంగళం డిపోలో ఎలక్ట్రిక్ బస్సు రీచార్జింగ్ స్టేషన్ కోసం రూ.7.6కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఎస్పీడీసీఎల్ సంస్థ అండర్‌కేబుల్, ట్రాన్స్‌ఫార్మర్ వంటి పనులను మొదలుపెట్టనుంది. అదే విధంగా ప్రాంగణంలో సివిల్‌వర్క్, చార్జింగ్‌మిషన్‌ల అమరిక వంటి మౌలిక వసతులకు రూ.6.3కోట్లు కేటాయించారు. పనుల టెండర్ ప్రక్రియ ఈ నెల్లోనే పూర్తికానుంది. రెండో విడతలో తిరుమల డిపోకు 100, శ్రీకాళహస్తి డిపోకు 100, పుత్తూరు డిపోకు 50 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. దాంతో తిరుమలకు పూర్తిస్థాయిలో ఈవీ బస్సులే నడవనున్నాయి.

## నా ధైర్యం మీరే నా బలం మీరే వైఎస్ జగన్ ఎమోషనల్ ట్వీట్

**అమరావతి, మార్చి 12 :** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎమోషనల్ ట్వీట్ చేశారు. వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతోమంది తనకు అండగా ఉన్నారని.. కష్టాల్లో తోడుగా నిలిచారన్నారు. ధైర్యం, బలం మీరే అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు. తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ జగన్ పార్టీ జెండాను ఆవిష్కరించి వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్ ట్వీట్ చేశారు. 'నా ధైర్యం మీరే.. నా బలం మీరే. నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తు న్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడు తున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు, ఒక లక్ష్యంతో లక్షలాది



మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు' తెలిపారు.రాబోయే రోజుల్లో ప్రతి అభిమాని కాలర్ ఎగరేసేలా వైఎస్సార్‌సీపీ ఉంటుందన్నారు వైఎస్ జగన్. వైఎస్సార్ ఆశయ సాధన కోసం 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించిందన్నారు. వైఎస్సార్సీపీ ఏపీ దశ, దిశను ని.. దేశ రాజకీయాల్లో ఎంతో మార్పు కనిపించిందన్నారు. విలువలు, విశ్వసనీయతతో.. ప్రజలు, దేవుణ్ని నమ్ముకున్నానని చెప్పుకొచ్చారు. వైఎస్సార్‌సీపీ కోట్లాదిమంది ప్రజల మదిలో ఉందన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజకీ పరిణామాలు వేగంగా మారాయి. వైఎస్ జగన్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ తర్వాత 2011లో వైఎస్సార్‌సీపీని ఏర్పాటు చేశారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ సమాధి దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్ జగన్ ప్రకటించారు. ఆ తర్వాత కాంగ్రెస్, చేసి వైఎస్సార్‌సీపీలో చేరి 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీచేసి గెలిచారు. అయితే 2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాలేకపోయింది.. 2019లో ఏకంగా 151 సీట్లతో అధికారం లోకి వచ్చింది. 2024లో వైఎస్సార్‌సీపీకి ఘోర పరాజయం ఎదురైంది.. ఆ పార్టీ కేవలం 11 స్థానాలకు పరిమితమైంది.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కృషి విశేషమైనది: ఎమ్మెల్యే విజయ్ కుమార్




**అనకాపల్లి జిల్లా, మార్చి 12 :** ప్రజల గొంతుకగా వారి సమస్యలను ఎప్పటికప్పుడు ఎలుగెత్తి చూపుతున్న ఏబీ ఆయా సమస్యల పరిష్కారానికి ఆచరణీయ పద్ధతిలో ముందుకు కదులుతోంది. ఇందులో భాగంగా అధికారులు– ప్రజాప్రతినిధులు, ప్రజలకు మధ్య వారధిగా ఈరోజు (గురువారం) అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం పంచాయతీలో 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' కార్యక్రమాన్ని నిర్వహించింది. 'సెజ్' పునరావాస కాలనీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బైలపూడి శ్రీరామదాసు పర్యవేక్షణలో పంచాయతీ కార్యాలయంలో ఇవాళ ఉదయం పది గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ ప్రజాసమస్యల పరిష్కారంల్ కృషి విశేషమైనదని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చేపట్టిన 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా' కార్యక్రమాన్ని అభినందించారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన 'ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి' యాజమాన్యానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావడంలో ఇలాంటి వేదికలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ 'జల్ జీవన్ మిషన్' పథకం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి, స్వచ్ఛమైన మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేసి, మెరుగైన రవాణా సౌకర్యాల కోసం రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. యువతకు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ఎమ్మెల్యే రెండు కీలక ప్రకటనలు చేశారు.

## ఏపీకి మరో పరిశ్రమ.. శంకుస్థాపన చేసిన లోకేశ్

**నెల్లూరు, మార్చి12:** సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ వల్ల స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ పరిశ్రమకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరం ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుర్తు చేశారు.ఒక వైపు రక్షణ శాఖకు సంబంధించినవి తయారు చేస్తూ.. మరో వైపు మత్స్యకారులకు ఈ సంస్థ సహకారం అందిస్తుందని చెప్పారు. స్వల్ప ఖర్చుతో కూడిన శ్రమతో అధిక ఆదాయం పొందేలా ఈ పరిశ్రమ పని చేస్తుందన్నారు. మత్స్యకారులు చాలా క్రమశిక్షణతో ఉంటారని వివరించారు. గతంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలో ఈ గ్రామ ప్రజలు రహదారులను అలంకరించి స్వాగతం పలికారని.. ఇది తన జీవితంలో మరిచిపోలేనని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.ఇక ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారు ఉందన్నారు. నమో.. అంటే నారా చంద్రబాబు, మోదీ అని అభివర్ణించారు. చంద్రబాబు విజనరీ.. హైదరాబాద్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని వివరించారు. అందుకే




పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని చెప్పారు.ఇదే సమావేశంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అద్భుతమైన పరిశ్రమ నెల్లూరు జిల్లాకు రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కంపెనీ ఎండీ నికుంజ్ తదితరులు పాల్గొన్నారు.ఆయా శాఖల్లో ఫైళ్ల క్లియరెన్స్ ఎంత వేగంగా జరుగుతోందనే అంశంపై సీఎం చంద్రబాబు అందరు మంత్రులకు రేటింగ్స్ ప్రకటించారు. సీఎం చంద్రబాబు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఫైళ్ల క్లియరెన్స్ అంశంలో ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అగ్రస్థానంలో నిలిచారు. అచ్చెన్నాయుడు తర్వాతి స్థానాల్లో వరుసగా నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాలుగో స్థానంలో ఉండడం గమనార్హం.ఇక ఈ మంత్రుల పనితీరుకు సంబంధించిన రేటింగ్స్‌లో హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత చిట్టచివరి స్థానంలో ఉన్నట్లు చంద్రబాబు లెక్కల ప్రకారం తెలిసింది. ఈ సందర్భంగా తమ శాఖలోని ఫైళ్లను క్లియర్ చేసేందుకు మంత్రులు ఎంత సమయం తీసుకుంటున్నారో వివరంగా వెల్లడించిన సీఎర్ణయాలు వేగంగా పూర్తి అయ్యేలా త్వరగా ఫైళ్లను క్లియరెన్స్ చేయాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన వెల్లడించారు.మరోవైపు.. సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమావేశం రెండో రోజు కూడా జరగనుంది. ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖపై ప్రత్యేక ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. అలాగే ఆదాయార్జనకు సంబంధించిన శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించనున్నారు. రాష్ట్ర విద్యా రంగం, రాష్ట్రంలో ఉపాధి అవకాశాలపై కూడా ఈ కలెక్టర్ల సమావేశంలో చర్చించనున్నారు. కోర్టు?ల్లో ఉన్న కేసులు, న్యాయ శాఖ పరిధిలో ఉన్న అంశాలపైనా అధికారులు సీఎంకు వివరాలు అందించనున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు సంబంధించి కూడా సీఎం చంద్రబాబు ప్రత్యేక సమీక్ష చేయనున్నారు. ఈ సమీక్ష కలెక్టర్లు, ఎస్పీలతో కలిసి జరగనుండగా.. ఏపీలో చట్టాన్ని మరింత బలోపేతం చేసే విషయాలపై చర్చ జరపనున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం


# జమ్ముకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం

**జమ్ముకశ్మీర్ :** మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నారు. ఆయనతో పాటు జమ్ముకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరి కూడా అన్నారు. జమ్ములోని ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి వెళ్తుండగా వారిపై కాల్పులు జరిగాయి. భద్రతా సిబ్బంది అప్రమత్తతతో ఇద్దరు వీవీఐపీలు సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని అధికారులు తెలిపారు. మరోవైపు భద్రతా వైఫల్యం కారణంగా ఈ ఘటన జరిగినట్లు జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. బుధవారం జమ్ములోని గ్రేటర్ కైలాష్ ప్రాంతంలో ఉన్న రాయల్ పార్క్‌లో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత కుమార్తె పెళ్లికి ఫరూక్ అబ్దుల్లా హాజరయ్యారు. ఆయనతో పాటు జమ్ముకశ్మీర్ డిప్యూటీ సీఎం సురీందర్ ఛౌదరీ, ముఖ్యమంత్రి సలహాదారుడు ఉన్నారు. కార్యక్రమం ముగించుకుని బయటకు వస్తున్న సమయంలో ఓ వ్యక్తి వెనక నుంచి ఫరూక్?పై పాయింట్ రేంజ్‌లో తుపా కీతో కాల్చేందుకు ప్రయత్నించాడు. అయితే అక్కడ భద్రతా విధు ల్లో ఉన్న ఒక ఇన్‌స్పెక్టర్, సబ్‌ఇన్‌స్పెక్టర్ వెంటనే స్పందించి నింది తుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఒక రౌండ్ కాల్పులు జరిపినప్పటికీ ఎవరూ గాయపడలేదు. ఘటన తర్వాత భద్రతా సిబ్బంది ఫరూక్? అబ్దుల్లాను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు కూడా వెలుగులోకి వచ్చాయి. 20 ఏళ్లుగా ఫరూక్ అబ్దుల్లాను



చంపాలని ప్లాన్నిందితుడు జమ్ములోని పురాణీ మండీ ప్రాంతానికి చెందిన కమల్ సింగ్? (63)గా పోలీసులు గుర్తించారు. అతడు గత 20 ఏళ్లుగా ఫరూక్ అబ్దుల్లాను చంపాలని కుట్ర చేస్తున్నట్లు విచారణలో తెలిపాడు. నిందితుడి వద్ద ఉన్న లైసెన్స్ గన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన సమయంలో నిందితుడు కమల్ సింగ్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఉగ్రవాద సంబంధం లేదని ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు. అయితే ఈ ఘటన తర్వాత ఫరూక్ అబ్దుల్లా ఇంటి వద్ద భద్రతను పెంచినట్లు జమ్ము సౌత్ పోలీసు సూపరింటెండెంట్ అజయ్ శర్మ తెలిపారు. దేవుని దయతో తృటిలో తప్పింది : ఒమర్ అబ్దుల్లాతన తండ్రిపై జరిగిన హత్యాయత్నంపై జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. జడ్ ప్లస్ కేటగిరీ రక్షణలో ఉన్న వ్యక్తికి ఇంత దగ్గరగా దుండగుడు ఎలా రాగలిగారని ఆయన ప్రశ్నించారు. దేవుతి దయతో తన తండ్రి తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారని చెప్పారు. ఆ సమయంలో ఉపముఖ్యమంత్రి సురీందర్ చౌదరీ, ఇతర నేతలు కూడా ఉన్నారని చెప్పారు. భద్రతలో భారీ లోపంఈ ఘటనపై ఉప ముఖ్యమంత్రి సురిందర్ చౌధరీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ సీఎం, ఉప ముఖ్యమంత్రి, సీఎం సలహాదారు ఉన్న కార్యక్రమంలో ఒక వ్యక్తి తుపాకీతో లోపలికి రావడం చాలా పెద్ద భద్రతా లోపమని అన్నారు. ఖండించిన రాజకీయన నేతలుజమ్ముకశ్మీర్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా ఈ ఘటనపై ఆందోళ వ్యక్తం చేస్తూ భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తారు. జమ్ములో పెళ్లి వేడుక సందర్భంగా ఫరూక్ అబ్దుల్లా, సురీందర్ ఛౌదరీపై కాల్పులు జరిపిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి హింసాత్మక ఘటనలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయని, దానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పీపుల్స్? కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే సజాద్? లోన్ ఈ ఘటనను ఖండించారు. దేవుని దయతో వారు సురక్షితంగా బయటపడ్డారని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీ అగా రుహుల్లా మెహ్దీ కూడా ఈ ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## మహారాష్ట్ర అసెంబ్లీకి బాంబు బెదిరింపు.. భారీ భద్రత మధ్య సమావేశాలు



**ముంబై, మార్చి 12:** మహారాష్ట్ర అసెంబ్లీకి బాంబు బెదిరింపులు రావటంతో తీవ్ర కలకలం చెలరేగింది. ముంబైలోని విధాన్ భవన్‌లో బాంబు పెట్టామంటూ గుర్తు తెలియని దుండగులు గురువారం ఉదయం అధికారులకు మెయిల్ పెట్టారు. మెయిల్ నేపథ్యంలో అధికారులు అప్రమత్తం అయ్యారు. బాంబ్ స్క్వాడ్ బృందాన్ని రంగంలోకి దింపారు. అసెంబ్లీలోని వారిని దూరంగా పంపించేశారు. బాంబ్ స్క్వాడ్‌తో పాటు పోలీసులు కూడా తనిఖీలు నిర్వహించారు. అసెంబ్లీలో ఎలాంటి బాంబు లేదని తేలింది. దర్యాప్తు అధికారులు బెదిరింపులకు పాల్పడ్డ వారికోసం అన్వేషిస్తున్నారు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో అసెంబ్లీలో సెక్యూరిటీ కట్టుదిట్టం అయింది. మీడియా, అసెంబ్లీ సిబ్బంది, సాధారణ జనానికి అధికారులు అనుమతి ఇచ్చారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. భారీ భద్రత మధ్య ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఇక, సైబర్ సెల్ అధికారులు ఆ మెయిల్ ఎక్కడినుంచి వచ్చిందన్న దానిపై దృష్టి సారించారు. ఫోరెన్సిక్ నిపుణులు డిజిటల్ ఫుట్ ప్రింట్స్ కోసం వెతుకుతున్నారు. ఇక, ఈ సంఘటనపై మహారాష్ట్రం హోం మంత్రి పంకజ్ మాట్లాడుతూ.. 'గురువారం ఉదయం 6.27 గంటలకు బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. విధాన్ భవన్‌తో పాటు, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, హైకోర్టుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. ప్రాథమిక దర్యాప్తులో ఆ మెయిల్ ఫేక్ అని తేలింది. అధికారులు మెయిల్ పంపిన వ్యక్తిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు' అని తెలిపారు.

## మా పిల్లలకు విషం ఇస్తున్నారు



**బెంగళూరు:** కేసీ వ్యాలి మురుగునీరు మూడోవిడత శుద్ధీకరణ చేయకుండానే కోలారు చెరువులకు విడుదల చేసి విషం నింపుతున్నారంటూ రంగు మారిన నీటి బాటిల్‌తో జేడీఎస్ ఎమ్మెల్యే మంజునాథ్( నిరసన తెలిపారు. శాసనసభలో ఎమ్మెల్యే వ్యాఖ్యలతో బీజేపీ, కాంగ్రెస్ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముళబాగిలు జేడీఎస్ ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్ రంగుమారిన నీటి బాటిల్‌ను సభలో ప్రదర్శించారు. బెంగళూరు మురుగనీటిని సంస్కరించి కోలారు, చిక్కబళ్ళాపుర చెరువులకు కోరమంగల-చల్లఘట్ట (కేసీ) వ్యాలీ పథకం గురించి చర్చకు కారణమైంది. ప్రశ్నోత్తర వేళ రెండు చేతులలో తలా ఒక బాటిల్‌ను ప్రదర్శించారు. ఒక చేతిలో బెంగళూరుకు ఇస్తున్న కావేరి నీరు, మరొక చేతిలో కోలారు ప్రజలకు ఇస్తున్న కేసీ వ్యాలీ నీరు అంటూ చిన్ననీటి పారుదలశాఖ మంత్రి ఎన్ఎ?స భోసరాజుకు చూపించారు. మీకు చేతులెత్తి విన్నవించుకుంటున్నా, మీరు మాకు భద్ర లేదా కావేరి నీరు ఇవ్వడం లేదు, మురుగునీరు ఇస్తున్నారు, దీన్ని మూడో విడత శుద్ధీకరణ కూడా చేసి ఇవ్వండి, లేకుంటే మా పిల్లలకు విషం ఇచ్చినట్టు అవుతుంది. కోలారు, చిక్కబళ్లాపురల నుంచి కాంగటస్రకు 8మంది ఎమ్మెల్యేలు ఇచ్చారు. మీరు ఆ ప్రజలకు మోసం చేయవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై మంత్రి బోసరాజు స్పందిస్తూ ఈ ప్రాంతంలో భూగర్భజలాలు 1200 అడుగులకు పడిపోవడంతో అనివార్యంగా ఈ పథకాన్ని అమలు చేశామని, ప్రస్తుతం 250-300 అడుగులకు నీరు లభిస్తోందన్నారు. ఐఐఎ?సీ నుంచి పరీక్షలు జరుగుతున్నాయని, ఈ నీటి నుంచి కలిగే దుష్ప్రభావాలపై ఇంకా సమాచారం లేదన్నారు. ఈ నేపథ్యంలో మూడో దశ శుద్ధీకరణ ప్రస్తావన ప్రభుత్వం వద్ద లేదన్నారు. సమృద్ధి మంజునాథ్ రెండు బాటిళ్లతో నీరు తెచ్చారని, ఏ బాటిల్‌లోని నీరు ఏదో .మంత్రి కృష్ణబైరేగౌడ మాట్లాడుతూ శాస్త్రీయ చర్యలు ప్రకారం నీటిని శుద్ధీకరిస్తున్నామన్నారు. రాజకీయ కారణాలకు ఉత్తమ పనులకు అనవసరంగా మసి పూయరాదన్నారు. 2006లో భద్రా నుంచి నీరు తెస్తామని భూమిపూజ చేసినవారు ఏమీ చేయలేదన్నారు. ప్రస్తుతం అక్కడ భూగర్భజల సమస్య పరిష్కారమైందన్నారు. దీన్ని వివాదం చేయరాదన్నారు. ఒకవేళ సమస్య ఉంటే సైంటిఫిక్ ఇన్‌స్టిట్యూట్ నివేదిక ఇస్తే, ఆమేరకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. కేసీ వ్యాలీ, హెచ్ఎన్ వ్యాలీల నీటితో నిండిన చెరువులను వరల్డ్ బ్యాంకు, యునైటెడ్ నేషన్స్ సంస్థల ప్రతినిధులు పరిశీలించి ప్రశంసలు ఇచ్చారన్నారు. కేంద్రప్రభుత్వ పార్లమెంటరీ కమిటీ కూడా పరిశీలించి దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు సిఫారసు చేసిందన్నారు. బసవరాజ్‌బొమ్మై దీన్ని అనుసరించారన్నారు. ఈ నేపథ్యంలో నిష్కారణంగా ఎక్కడో ఒక పంటకు పురుగు పట్టిందని, అందుకు కేసీ వ్యాలీ, హెచ్ఎన్ వ్యాలీ నీటి నాణ్యతే కారణమనడం సరికాదన్నారు. తాము శాస్త్రీయ విధానాలతోనే నీటి సరఫరా ప్రక్రియ చేపట్టామని స్పష్టం చేశారు.

# దేశంలో ఎల్పీజీ కొరత- శిర్డీలో ప్రసాదం తయారీపై ప్రభావం- పెళ్లిళ్లపై కూడా ఎఫెక్ట్

**శిర్డీ :** ఇరాన్ యుద్ధం వల్ల భారత్‌లో గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ ప్రభావం దేశంలోని పలు దేవాలయాలు, పెళ్లిళ్లపై పడింది. దీంతో శిర్డీలోని సాయిబాబా ఆలయ అధికారులు భక్తుల కోసం ప్రసాదం సిద్ధం చేయడంపై ఆందోళన చెందుతున్నారు. ఎల్పీజీ కొరత దృష్ట్యా బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) క్యాంటీన్ సేవలను మరో రెండు రోజుల్లో మూసివేయనుంది. శిర్డీ ఆలయంలో గ్యాస్ కొరతశిర్డీ సాయిబాబా గుడిలోని ప్రసాదాలయంలో రోజూ 40,000 వేల మంది భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. ఈ ప్రసాదాన్ని సిద్ధం చేయడానికి అర టన్ను ఎల్పీజీ గ్యాస్ వినియోగం అవుతుంది. అయితే గ్యాస్ కొరత వార్తలు ఆలయ అధికారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం శిర్డీ సాయిబాబా సంస్థాన్‌లో 14రోజులపాటు ప్రసాదం తయారుచేయడానికి సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయి. అయితే ఇజ్రాయెల్, అమెరికా-ఇరాన్ యుద్ధం మరికొన్ని రోజులు కొనసాగితే మాత్రం శిర్డీ ఆలయంలో ఎల్పీజీ కొరత ఏర్పడే అవకాశం ఉంది. అప్పుడు ప్రసాదం చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి. ఈనెల చివర్లో శ్రీరామనవమి పండగ జరగనుంది. అప్పుడు గుడిలో లడ్డూలు, బూందీల తయారీని ఆపేయాల్సి వస్తుందని శిర్డీ సాయిబాబా సంస్థాన్ అధికారులు భయపడుతున్నారు.
2009లో ప్రసాదాలయంలో రోజుకు 200 కిలోల ఎల్పీజీని ఆదా చేసే సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశామని శిర్డీ సాయిబాబా సంస్థాన్ పరిపాలనా అధికారి అతుల్ బాగ్ చెప్పారు. దీని ద్వారా వచ్చే సౌర శక్తితో ప్రతిరోజు ఐదు టన్నుల బియ్యం, పప్పు వండుతున్నామని తెలిపారు. ఇంధన కొరత ఏర్పడే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ సౌర విద్యుత్ వ్యవస్థపై ప్రసాదాన్ని తయారుచేస్తున్నామని పేర్కొన్నారు. "మేము ఇప్పుడు 1.5 టన్నుల గ్యాస్ ఆదా చేస్తున్నాం. అలాగే ఎల్పీజీని నిల్వ చేయడానికి 10 టన్నుల సామర్థ్యం గల రెండు ట్యాంకులను ఏర్పాటు చేశాం. ఈ ట్యాంకులలో గరిష్ఠంగా 20,000 కిలోల గ్యాస్ నిల్వ చేయవచ్చు" అని అతుల్ బాగ్ స్పష్టం చేశారు. కలపను సిద్ధం చేస్తున్న దేవాలయాలుఅలాగే కర్ణాటకలోని పలు దేవాలయాలపై ఎల్పీజీ కొరత ప్రభావం పడింది. ఈ క్రమంలో ప్రసాదం తయారీకి కలపను నిల్వ చేస్తున్నాయి. ఇదే విషయంపై అఖిల కర్ణాటక హిందూ ఆలయ అర్చకుల సమాఖ్య అధ్యక్షుడు ఎంఎస్ వెంకటాచల్లయ్య స్పందించారు. కర్ణాటకలోని దేవాలయాలలో తక్షణ గ్యాస్ సంక్షోభం లేదన్నారు. "మా వద్ద ఒక వారానికి సరిపడా ఎల్పీజీ సిలిండర్ స్టాక్ ఉంది. అయితే గ్యాస్ కొరత తర్వాత కొనసాగితే భక్తులకు ప్రసాదం అందించడంలో సమస్యలు ఎదురవుతాయి. ఎల్పీజీ సంక్షోభాన్ని అధిగమించడానికి రాష్ట్రంలోని అనేక దేవాలయాలు కలపను నిల్వ చేయడం ప్రారంభి పెద్దగా ఆధారపడటం లేదు. ఎల్పీజీ సంక్షోభం మమ్మల్ని పెద్దగా ప్రభావితం చేయలేదు. మా వంటశాలలు స్టీమ్ ఆధారితమైనవి. అందుకే గ్యాస్‌ను చాలా తక్కువ మొత్తంలో వినియోగిస్తాం" అని అక్షయ పాత్ర ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. క్యాంటీన్‌పై గ్యాస్ కొరత ఎఫెక్ట్అలాగే ఎల్పీజీ కొరత బృహన్‌ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌ను (దీవీజ) తాకింది. బీఎంసీ క్యాంటీన్ సేవలను మరో రెండు రోజుల్లో మూసివేయనున్నారు. అలాగే వంట కోసం ఎలక్ట్రిక్ గ్రిల్‌ను ఉపయోగించడానికి అనుమతి కోరినట్లు బీఎంసీ



క్యాంటీన్ మేనేజర్ ఈటీవీ భారత్‌కు వెల్లడించారు. "క్యాంటీన్‌లో ఉన్న గ్యాస్ స్టాక్ గురువారం వరకు మాత్రమే సరిపోతుంది. ఎల్పీజీ సిలిండర్ల కొరత కారణంగా ఇతర ప్రభుత్వ క్యాంటీన్లు కూడా మూతపడుతున్నాయి. కాబట్టి ఇతర ప్రభుత్వ క్యాంటీన్ల నుంచి ప్రజలు భోజనం కోసం మా బీఎంసీ క్యాంటీన్‌కు వస్తున్నారు. దీని కారణంగా రద్దీ పెరిగింది. ఈ సమస్యను కార్మిక శాఖకు నివేదించాం. గ్యాస్ అందుబాటులో లేకపోతే క్యాంటీన్‌లో ఎలక్ట్రిక్ గ్రిల్స్‌ను ఉపయోగించడానికి కూడా మేము అనుమతి కోరాం" అని బీఎంసీ క్యాంటీన్ మేనేజర్ తెలిపారు. మూతపడుతున్న రెస్టారెంట్లు!మరోవైపు, మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఎల్పీజీ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ జోరుగా జరుగుతుందని పోలీసులకు నివాసితులు ఫిర్యాదు చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలోని అనేక రెస్టారెంట్లు ఆదివారం వరకు మూసివేయాలని నిర్ణయించాయి. ఎందుకంటే వారి వద్ద 30 శాతమే గ్యాస్ స్టాక్ ఉంది. అమరావతి జిల్లాలో అనేక హోటళ్ల యజమానులు తమ మెనూను గణనీయంగా తగ్గించాలని నిర్ణయించుకున్నారు. పెళ్లిళ్లపై ప్రభావంఎల్పీజీ కొరత ప్రభావం వివాహాలపై కూడా పడింది. గ్యాస్ కొరత ఏర్పడితే తాము గతంలో తీసుకున్న పెళ్లి క్యాటరింగ్ ఆర్డర్లను రద్దు చేసుకోవాల్సి వస్తుందని హోటళ్ల యజమానులు ఆందోళన చెందుతున్నారు. పింప్రి-చించ్వాడ్‌లో గ్యాస్ కొరత రాబోయే రెండు నెలల్లో జరిగే 10,000 వివాహాలను ప్రభావితం చేయనుంది. ఎందుకంటే ఏప్రిల్, మే నెలల్లో 30 శుభ ముహూర్తాలు ఉన్నాయి. ఈ కాలంలో అక్కడ సుమారు 10,000-12,000 వివాహాలు జరుగుతాయని అంచనా. అలాగే గ్యాస్ కొరత కారణంగా కొంతమంది క్యాటరర్లు ఇప్పటికే భోజనం ధరకు పెంచేశారు. ప్లేట్‌కు 10-20 శాతం ఎక్కువ వసూలు చేయడం ప్రారంభించారు. ఇది ఆటోమేటిక్‌గా పెళ్లి ఖర్చులను పెంచేస్తుంది. దీంతో పెళ్లిళ్లు చేసే మధ్యతరగతి ప్రజానీకం ఆందోళన చెందుతోంది.

# చమురు, ఎల్‌పీజీ సంక్షోభం లేదు- ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు

**న్యూ ఢిల్లీ :**పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాబోయే రోజుల్లో పెట్రోల్, ఎల్?పీజీ కొరత ఏర్పడవచ్చునన్న వార్తలను ప్రధాని మోదీ ఖండించారు. ప్రజలు ఎవరూ భయాందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావాల్ని గమనిస్తున్నామని, భారతీయుల ప్రయోజాలకు అనుగుణంగానే ముందుకెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇదివరకు ఎలాంటి పరిస్థితి తలెత్తినా ప్రజల ఆకాంక్షలకే ప్రాధాన్యమిస్తూ వచ్చామని, ఇప్పుడూ అదే చేస్తామని తేల్చి చెప్పా రు. తమిళనాడు తిరుచిరాపల్లిలో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. నూతన ప్రాజెక్టులు తమిళనాడు యువతకు ఇంధన లభ్యత, కనెక్టివిటీని పెంచుతాయని, అలాగే, వేలాది మందికి ఉపాధిని కల్పిస్తాయని మోదీ పేర్కొన్నారు. తమి ళనాడు పర్యటనలో ఉన్న మోదీ అధికార డీఎంకేపై విమర్శలు గుప్పించారు. తమిళ ప్రజలు, ప్రతి కుటుంబం కోసం పనిచేసే ప్రభుత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కేవలం ఒకే కుటుంబం కోసం పనిచేసే ప్రభుత్వం కాదని మోదీ అన్నారు. రాష్ట్రంలో మార్పు తీసుకురావడం కేవలం ఎన్‌డీఏ వల్లనే సాధ్యమని ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు. 2021లో తమిళనాడు ప్రజలు డీఎంకేను అధికారంలోకి తీసుకొచ్చారని, కానీ వారు దానిని బాధ్యతగా తీసుకోవడానికి బదులుగా, ప్రజ లను మోసం చేశారని విమర్శించారు. అన్ని నదులు సము ద్రంలోకి వెళ్లినట్లే, తమిళనాడులోని అవినీతి డబ్బు అంతా ఒకే కుటుంబానికి వెళు తోందని డీఎంకేను లక్ష్యంగా చేసుకుని విమ ర్శలు గుప్పించారు.



2021లో తమిళనాడు ప్రజలు డీఎంకేకు అధికారమిచ్చారని, ఇందుకు బాధ్యత తీసుకోకుండా ప్రజల్ని వదిలేసి వారి కుటుంబానికే ప్రాధాన్యతనిస్తూ వెళ్తున్నారని ప్రధాని మోదీ దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని ఏటీఎంలా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. రెండు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ప్రారంభంఎన్డీఏ సభకు ముందు తిరుచ్చిలోని రూ.5,655 కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నాగర్‌కోయిల్-చర్లపల్లి, పోదనూర్(కోయంబత్తూర్)-ధన్‌బాద్ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు, తిరునెల్వేలి-మంగళూరు, రామేశ్వరం-మంగళూరు, మయిలాడుదురై-తిరువారూర్-కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, ఎల్.మురుగన్, తమిళనాడు రాష్ట్ర మంత్రి తంగం తెన్నరసు, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి, ఇతర కూటమి పార్టీల ముఖ్యనేతలు పాల్గొన్నారు. భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే బాధ్యత కేంద్రానిదే : మోదీఅంతకుముందు పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు బాధితులతో నిరంతరం సంప్రదింపులు చేస్తూ వారికి సాయం చేస్తున్నాయని వెల్లడించారు. కేరళలో పర్యటించిన ప్రధాని, ఎర్నాకుళంలో 10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కొచ్చి రిఫైనరీలో 5 వేల 500 కోట్లతో నిర్మించనున్న పాలీప్రొఫైలిన్ యూనిట్‌కు ప్రధాని శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన సభలో మాట్లాడిన ప్రధాని, పశ్చిమాసియాలో చిక్కుపోయిన భారతీయుల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఇదే సమయంలో యుద్ధం పేరుతో విమర్శలకు పాల్పడుతోందంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. సంక్షోభంలో చిక్కుకున్న భారతీయులను తమ ప్రభుత్వం ఎప్పుడూ విడిచిపెట్టబోదని ప్రధాని స్పష్టం చేశారు. "గల్ఫ్‌లోని మిత్రదేశాల ప్రభుత్వాలు మన పౌరులను జాగ్రత్తగా చూసుకుంటున్నాయి. నేను ఆయా దేశాలకు ధన్యవాదాలు చెబుతున్నాను. ఆ దేశాల్లోని మన రాయబార కార్యాలయాలు, మిషన్లు వారికి నిరంతరం సహాయం అందిస్తున్నాయి. ఎవరికైనా ఆహారం కావాలన్నా, వైద్య సాయం కావాలన్నా, నివాసానికి సాయం కావాలన్నా, చట్టపరమైన సాయం కావాలన్నా అందిస్తున్నాం. కానీ ఇంతపెద్ద సంక్షోభంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేయడం దురదృష్టకరం. మన ప్రజలు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుపోతే ఈ వ్యక్తులు (కాంగ్రెస్ నేతలు) మోదీని తిట్టడానికి రీల్స్ చేస్తున్నారు." అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

## 'ఫరూఖ్ అబ్దుల్లాను 20 ఏళ్లుగా చంపాలనుకుంటున్నా'



**జమ్ముకశ్మీర్ :** మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా () పై బుధవారం హత్యాయత్నం జరిగింది. ఆయన ఓ పెళ్లి వేడుకలో పాల్గొని, వేదిక నుంచి తిరిగి వస్తుండగా ఓ దుండుగుడు ఆయనపై పాయింట్ బ్లాంక్ రేంజ్ నుంచి కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. కానీ వెంటనే సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై పక్కకు లాగడంతో బుల్లెట్ గురితప్పింది. తాను 20 ఏళ్లుగా ఫరూఖ్ అబ్దుల్లాను హత్య చేయాలనుకుంటున్నానని పోలీసుల దర్యాప్తులో దుండగుడు వెల్లడించడం గమనార్హం. ఘటనా స్థలంలోనే దుండగుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతడు జమ్ములోని పురాని మండి ప్రాంతానికి చెందిన 63 ఏళ్ల కమల్ సింగ్ జమ్వాల్‌గా గుర్తించారు. పోలీసుల దర్యాప్తు సందర్భంగా నిందితుడు.. తాను 20 ఏళ్లుగా ఫరూఖ్ అబ్దుల్లాను చంపాలని చూస్తున్నానని చెప్పినట్లు వెల్లడించారు. 'నేను ఫరూఖ అబ్దుల్లాను చంపాలని 20 ఏళ్లుగా చూస్తున్నా. ఇప్పుడు నాకు ఆ అవకాశం దొరికంది. కానీ అతడు చావలేదు. అతడు బతికిపోయాడు' అని పోలీసులు దర్యాప్తులో నిందితుడు చెప్పాడు. ఎందుకు చంపాలనుకుంటున్నావని ప్రశ్నించగా నా వ్యక్తిగత కారణం ఉందని అన్నాడు. పిస్టల్ ఎవరిది అని ప్రశ్నించగా తనదే అని పేర్కొన్నాడు. బుధవారం పెళ్లికి హాజరైన ఫరూఖ్ అబ్దుల్లా.. జమ్ముకశ్మీర్ ఉప ముఖ్యమంత్రి సురిందర్ చౌధరి, ముఖ్యమంత్రి సలహాదారు నజీర్ అస్లాం వాని, ఇతర నేషనల్ కాన్ఫరెన్స్ నాయకులతో కలిసి వేదిక నుంచి తిరిగి వస్తుండగా కమల్ సింగ్ హత్యాయత్నం చేశాడు. ఫరూక్ అబ్దుల్లా మెడపై పిస్తోల్ గురిపెట్టాడు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ అతడిని లాగేయడంతో బుల్లెట్ గురితప్పింది.

## లోక్‌సభ రూల్స్ ప్రకారమే నడుస్తుంది నేనెప్పుడూ ఆ నియమాలు ఉల్లంఘించలేదు


**న్యూ ఢిల్లీ :**దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమే లోక్‌సభ అని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ప్రతిపక్ష సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నిన్నటి సభలో వీగిపోయిన నేపథ్యంలో, గురువారం ఓం బిర్లా లోక్‌సభకు హాజరయ్యారు. తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానంపై 12 గంటల పాటు చర్చ జరిగిందని, ఈ క్రమంలో తన ప్రవర్తనపై ప్రతిపక్షం ఆందోళన వ్యక్తం చేసిన అంశాన్ని స్పీకర్ ప్రస్తావించారు. తాను ఎల్లప్పుడూ సభ నిర్దేశించిన నియమ నిబంధనలు, విధానాలకు లోబడే విధులు నిర్వర్తించినట్టు తెలిపారు. ఇకపై కూడా తన విధులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహిస్తానని పునరుద్ఘాటించారు. మంత్రి అయినా, ప్రతిపక్ష ఎంపీ అయినా, సభలోని ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "సభలోని సభ్యులు సభా సంప్రదాయాలను బలోపేతం చేశారు. సభ గౌరవాన్ని పెంచారు. నాపై



నమ్మకం ఉంచినందుకు అందరికీ ధన్యవాదాలు చెబుతున్నాను. నా విధులను నిష్పక్షపాతంగా, న్యాయబద్ధంగా నిర్వహిస్తానని మీకు హామీ ఇస్తున్నాను."- ఓం బిర్లా, లోక్ సభ స్పీకర్అ oదరికీ ఆ హక్కు ఉంటుంది!కొంత మంది సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్న ఆరోపణలపై ఓం బిర్లా స్పందించారు. "ప్రతిపక్ష ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కొందరు సభ్యులు ఆరోపించారు. వాస్తవానికి మంత్రి అయినా లేదా ప్రతిపక్ష ఎంపీ అయినా, ఏ సభ్యుడైనా సరే, నిబంధనల ప్రకారం మాట్లాడే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని నేను స్పష్టం చేయా లని అనుకుంటున్నాను" అని బిర్లా పేర్కొన్నారు. సభా కార్యక్రమాలు సజావుగా జరగడానికి నిబంధనలు పాటించడం చాలా అవసరం అని ఓం బిర్లా అన్నారు. "సభ నిబంధనల ప్రకారమే నడుస్తుంది. ంచలేదు. నిబంధనలు అనేవి సభ్యులందరికీ సమా నంగా వర్తిస్తాయి" అని ఆయన స్పష్టం చేశారు. ముందుగా నోటీ సు ఇవ్వాల్సిందే!'ఏ అంశం మీదనైనా మాట్లాడాలని అనుకుంటే, ప్రధాన మంత్రైనా, మరెవరైనా ముందుగా నోటీసు ఇవ్వాలి. ఆ తర్వాతే వారికి అనుమతి లభిస్తుంది. కనుక ఈ సభలోని ఏ సభ్యునికి కూడా నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా మాట్లాడే హక్కు ఉండదు' అని స్పీకర్ ఓం బిర్లా తేల్చిచెప్పారు.

## ఆ ముగ్గురినీ పక్కన పెట్టండి.. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తక వివాదంపై సుప్రీం కోర్టు






**న్యూ ఢిల్లీ :**జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ మండలి( ఎన్‌సీఈఆర్‌టీ) 8వ తరగతి సాంఘిక శాస్త్ర పాఠ్య పుస్తకంలో 'న్యాయ వ్యవస్థలో అవినీతి' పాఠ్యాంశాన్ని చేర్చేందుకు కారకులైన వారిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ ముగ్గురు నిపుణులతో ఇకపై ఎలాంటి సంబంధాలు కొనసాగించొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. న్యాయ వ్యవస్థలో నెలకొన్న అవినీతి గురించి వివాదాస్పద అంశంగా పాఠ్యపుస్తకంలో చేర్చడంపై ఎన్‌సీఈఆర్‌టీ.. సర్వోన్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో పాటు ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# ధాన్యం ఎగుమతి,దిగుమతులను సమీక్షించాలి !

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రాల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రామీణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రాష్ట్రాల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా÷–యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది.ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవక పోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు. పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు డమ్మీలుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం ముందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం, ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీకృత పద్ధతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది.



# గ్యాస్ కొరతతో హోటళ్లు మూత

**హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం**

**ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత**

**ప్యారడైజ్ హోటల్ కూడా అదే దుస్థితి**

**బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు**



**హైదరాబాద్,మార్చి12:** వంటగ్యాస్ కొరత హోటల్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ఇక్కడ హాస్టళ్లో ఉంటూ చదువుకుంటున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్య దుర్భర పరిస్థితి నెలకొంది. అలాగే హోటల పరిశ్రమపై ఆధారపడ్డ నిరుద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. వంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం పీజీ యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఓవైపు గ్యాస్ కొరతతో నగరంలోని పలు హోటళ్లను తాత్కాలికంగా మూసేస్తుంటే, మరోవైపు హాస్టళ్ల నిర్వహణపై యజమానులు మల్లగుల్లాలుపడుతున్నారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా బుధవారం నుంచి నగరంలో దాదాపుగా ఆగిపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారింది.గ్యాస్ వినియోగం ఎక్కువ అయ్యే దోసె, పూరీ, చపాతీ వంటకాలను తాత్కాలికంగా అన్ని హాస్టళ్లలో నిలిపివేసినట్లు సమాచారం. గ్యాస్ కొరత తీరేవరకు అన్నం, సాంబారు, కూరతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందించగలమని ఐటీకారిడార్‌లోని హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ప్రకటించారు. చికెన్, కోడిగుడ్డుకూర, వేపుళ్ల వంటి అదనపు వంటలను నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు. టీ, కాఫీ లాంటివాటిని అందించలేమని వెల్లడిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో మూడు, నాలుగు రోజులుగా సిలిండర్ల బుకింగ్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సర్వర్ డౌన్‌తో బుకింగ్ కావడం లేదంటున్నారు. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉన్నా కావడం లేదంటున్నారు.ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. బుధవారం నుంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. సిలిండర్ కొరతతో హోటల్స్ మూసేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అవసరమైతే అవసరమైతే కట్టెల పొయ్యి మీద వంట చేస్తామని చెప్పారు. ఇక పలు ప్రాంతాల్లో టిఫిన్ సెంటర్‌లో కమర్షియల్ సిలిండర్ సరఫరా లేకపోవడంతో హోటల్ మూసివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టిఫిన్ సెంటర్ బందు చేసుకోవాల్సి వస్తదేమోనని ఆందోళన చెందారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్‌లో కొన్ని టిఫిన్ సెంటర్లలో గ్యాస్ లేకపోవడంతో మూసేస్తున్నారు. వేల రూపాయలు పెట్టి సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం ఎలా చేస్తామని చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కొరతతో పలు ప్రాంతాల్లో బిర్యానీ సెంటర్లు మూతపడ్డాయి. పలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో టీ షాపులు, బండి వ్యాపారులు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. కొందరూ గృహ వినియోగదారులు 14కిలోల గ్యాస్ సిలిండర్‌ను రూ.1800ల వరకు అమ్ముతున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతతో హోటళ్లు మూతపడుతున్నాయి. గృహావసరాల సిలిండర్ల సరఫరా తగ్గింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే రూ.5 భోజనానికి ఇబ్బంది ఉండదని జీహెచ్ఎంసీ వర్గాలు చెబుతున్నాయి.విద్యుత్‌తో నడిచే యంత్రాలతో భోజనం తయారు చేస్తున్న దృష్ట్యా గ్యాస్ కొరత ప్రభావం తయారీపై ఉండబోదని జీహెచ్ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. సిలిండర్లకు ప్రత్యామ్నాయ మర్గాలను నిర్వాహకులు అన్వేషిస్తున్నారని అమీర్‌పేట హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు చెబుతున్నారు. బుధవారం అమీర్‌పేట ప్రాంతంలోని హాస్టల్ నిర్వాహకులు 120కుపైగా ఎలక్ట్రికల్ స్టౌలు కొనుగోలు చేసినట్లు సమాచారం. కొందరు కట్టెల పొయ్యి ఏర్పాటుచేసుకున్నారని దుర్గానగర్ హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ చెప్పారు. గ్యాస్ కొరత నేపథ్యంలో హాస్టళ్ల యజమానులంతా ఒక్కటయ్యారు. నిర్వహణ విషయంలో తాత్కాలిక నిబంధనలు రూపొందించి అమలుచేస్తున్నారు.విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం నగరానికి వచ్చిన యువతకు ఆశ్రయమిచ్చే పేయింగ్ గెస్ట్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పుడు మరింత భారంగా మారింది. మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కోర్సులు నేర్చుకోడానికి వచ్చే విద్యార్థుల సంఖ్య ఏడాదిగా బాగా తగ్గింది. దాంతో ప్రైవేటు హాస్టళ్ల వ్యాపారం మందకొండిగా నడుస్తోంది. గ్యాస్ కొరత మమ్మల్ని మరింత నష్టాల్లోకి నెడుతుంది. ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాం. హాస్టల్‌లో ఉంటున్నవారికి అన్నం, కూర, సాంబారైనా వడ్డించడానికి ప్రత్నిస్తున్నాం అంటున్నారు.

# రైతులను బలహీనం చేసేలా చట్టాలు

**కౌలు రైతులను విస్మరిస్తున్న పాలకులు**

**వ్యవసాయరంగం మరింత సంక్షోభంలోకి నెట్టే చర్యలు**

**అమరావతి,మార్చి12:** పేద రైతు, కౌలు రైతు కేంద్రంగా ఉన్న వ్యవసాయాన్ని చట్టాల ద్వారా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మార్గం సిద్ధం చేస్తున్నారనేది స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయ సంక్షోభం, యువరైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయేగాని తరగడం లేదు. అందుకుగల కారణాలను, పరిష్కారాలను కనిపెట్టడంలో ప్రభుత్వం వైపు నుండి వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో 'డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్' పత్రాన్ని ప్రవేశ పెట్టినప్పుడు కొన్ని ముఖ్యాంశాలను ప్రస్తావించారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే సమయానికి వ్యవసాయరంగంపై ఆధారపడే జనాభా 60 శాతం నుండి 10 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నారు. నేడున్న వ్యవసాయ భూములు కూడా 30 శాతం చాలవని అంటున్నారు.. మిగతాది అవసరం లేదన్న ధోరణి కనిపిస్తోంది. అంటే ఆ భూములను ఎవరికైనా అమ్ముకోవచ్చన్న ధోరణి కనిపిస్తోంది. వ్యవసాయ రంగంలో మిగిలిపోయే మిగతా 50 శాతం జనాభాను పట్టణాలకు తరలించి వారిని చీప్ లేబర్‌గా వాడుకోవచ్చన్న దుర్మార్గ ఆలోచన కూడా ఇందులో ఇమిడి ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ సంవత్సరం 100 లక్షల ఎకరాలను అమ్మకానికి సిద్ధం చేసింది. నూతన నీటి విధానం' ప్రకారం కాలువలకు, పొలాలకు మీటర్లు పెట్టి నీటి వాడకాన్నిబట్టి రైతుల నుండి చార్జీలు వసూలు చేస్తారు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తారు. ఈ విధానం పేద రైతులకు వ్యతిరేకమైనదిగా గుర్తించాలి. అప్పుడు సాగునీరు చాలా ఖరీదైనదిగా మారుతుంది. ఇకపోతే విత్తన బిల్లు 2025' చూస్తే రైతులకు ఆందోళన కలుగుతుంది. విద్యుత్ సవరణ చట్టం 2025' ప్రకారం మొత్తం విద్యుత్ వ్యవస్థను ప్రైవేటీకరించడం ప్రధానాంశం. ఐదు సంవత్సరాలలో క్రాస్ సబ్సిడీని రద్దు చేయాలనేది మరో కీలకాంశం. ఇది మెట్ట ప్రాంతాలలో, గిరిజన ఏరియాలో, వెనుకబడ్డ ప్రాంతాలలో చిన్న రైతుల పంపుసెట్లు, లిఫ్టుల వ్యవసాయాన్ని బాగా దెబ్బతీస్తుంది. ఎరువుల విధానం 2025' ప్రకారం ఎరువులపై ప్రభుత్వ నియంత్రణ తొలగించారు. సకాలంలో రైతులకు అందక పోయినా, ఉండాల్సిన నాణ్యత లేకపోయినా, ధర పద్ధతులలో తేడాలున్నా ప్రభుత్వ యంత్రాంగానికి బాధ్యత లేదు.



ఇప్పుడు ఈ విధానంలో అదనంగా నానో లిక్విడ్ యూరియాను ప్రవేశ పెట్టింది. దాంట్లో నత్రజని 45 శాతం నుంచి 4 శాతానికి తగ్గుతుంది. యూరియాపై ప్రభుత్వ సబ్సిడీ మొత్తం తగ్గించి నగదు బదిలీ పథకం పెట్టాలని కేంద్రం రాష్ట్రాలను కోరుతోంది. నానో యూరియా తీసుకున్న రాష్ట్రంలో బస్తాకు రూ.800 సబ్సిడీ ఇస్తానని ప్రకటించింది. ప్రకృతి విపత్తుల చట్టం 25, సెక్షన్ 12లో బాధితులను ఆదుకోవడానికి వున్న సూచనలు తొలగించారు. సెక్షన్ 13లో పంటలు కోల్పోయిన రైతులకు చెందిన రుణాలు వాయిదా వేసి తిరిగి పంట రుణాలు రీషెడ్యూల్ చేసే చాప్టర్‌ను తొలగించారు.

ఇరవై నెలల్లో ఇన్ని చట్టాలు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం



# హార్దిక్ పాండ్యాపై కేసు నమోదు..

భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాపై జాతీయ జెండాను అవమానించారనే ఆరోపణలతో పుణే పోలీసులకు ఫిర్యాదు నమోదైంది. పుణేలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో అడ్వకేట్ వజీద్ ఖాన్ ఈ ఫిర్యాదు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం భారత జట్టు విజయోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఈ ఘటన జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రకారం హార్దిక్ పాండ్యా జాతీయ త్రివర్ణ పతాకాన్ని తన శరీరానికి చుట్టుకొని మైదానంలో అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ చర్య భారత జాతీయ జెండా గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దేశ పౌరులందరికీ జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. అయితే ఈ ఫిర్యాదుపై పోలీసులు ఇంకా వివరాలు వెల్లడించలేదు. ఇక క్రికెట్ పరంగా చూస్తే టీ20 వరల్డ్ కప్ 2026లో హార్దిక్ పాండ్యా అద్భుత ప్రదర్శన కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ కీలక పాత్ర పోషించారు. టోర్నమెంట్ మొత్తం మీద ఆయన తొమ్మిది వికెట్లు పడగొట్టడంతో పాటు రెండు అర్ధశతకాలు కూడా నమోదు చేశారు. ముఖ్యంగా నమీబియాపై జరిగిన మ్యాచ్‌లో 28 బంతుల్లో 52 పరుగులు చేసి జట్టుకు కీలక విజయాన్ని అందించారు. పాండ్యా ప్రదర్శనను గుర్తించిన ఐసీసీ అతన్ని 2026 టీ20 వరల్డ్ కప్ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌లో చోటు కల్పించింది. ఇది అతని ఆల్‌రౌండ్ ప్రతిభకు మరో గుర్తింపుగా భావిస్తున్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో టీమిండియా వరుసగా రెండోసారి టీ20 వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. ఇక మొత్తంగా మూడు సార్లు ఈ టైటిల్‌ను గెలిచిన తొలి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. 2007లో తొలి టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత్, ఇప్పుడు మళ్లీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది.

# తొలి పోరులో బెంగళూరుతో హైదరాబాద్ ఢీ!

**ఐపీఎల్ 2026 సమరానికి షెడ్యూల్ ఖరారు**

**డిఫెండింగ్ ఛాంపియన్‌తోనే ఆరంభం**

**బెంగళూరు వేదికపై కొనసాగుతున్న సస్పెన్స్**

క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్‌కు నగారా మోగింది. టాటా ఐపీఎల్ 2026 తొలి దశ షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం విడుదల చేసింది. మార్చి 28 నుండి ఏప్రిల్ 12 వరకు జరగనున్న మొదటి దశలో మొత్తం 20 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. మూడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాతే ఐపీఎల్ పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేస్తామని బోర్డు ప్రకటించింది. మార్చి 28న బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్న ఆరంభ వేడుకల అనంతరం తొలి పోరు ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , మాజీ ఛాంపియన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. సొంత గడ్డపై ఆర్‌సీబీ బోణీ కొట్టాలని చూస్తుండగా, హైదరాబాద్ తమ సత్తా చాటేందుకు సిద్ధమైంది. మరుసటి రోజు ఆదివారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్లు ఢీకొంటాయి.



తొలి దశలో మొత్తం నాలుగు డబుల్ హెడర్ అంటే రోజుకు రెండు మ్యాచ్‌లు మ్యాచ్‌లు ఉన్నాయి. మధ్యాహ్నం మ్యాచ్‌లు 3:30 గంటలకు, రాత్రి మ్యాచ్‌లు 7:30 గంటలకు ప్రారంభమవుతాయి. ఏప్రిల్ 4న సీజన్‌లో తొలి డబుల్ హెడర్ జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం ఢిల్లీ వర్సెస్ ముంబై, రాత్రి గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సీజన్‌లో మ్యాచ్‌లు బెంగళూరు, ముంబై, గౌహతి, న్యూ చండీగఢ్, లక్నో, కోల్‌కతా, చెన్నై, ఢిల్లీ, అహ్మదాబా, హైదరాబాద్‌లలో జరగనున్నాయి. రాజస్థాన్ రాయల్స్ తమ తొలి హోమ్ మ్యాచ్‌లను గౌహతిలో ఆడనుంది. అక్కడ చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్‌తో తలపడనుంది. పంజాబ్ కింగ్స్ తమ హోమ్ మ్యాచ్‌లను న్యూ చండీగఢ్‌లోని పీసీఏ స్టేడియంలో ఆడుతుంది. ఆర్‌సీబీకి బెంగళూరుతో పాటు రాయ్‌పూర్ రెండో హోమ్ గ్రౌండ్‌గా ఉండగా, పంజాబ్ కింగ్స్ ధర్మశాలలో, రాజస్థాన్ రాయల్స్ జైపూర్‌లో కూడా తమ హోమ్ మ్యాచ్‌లను ఆడనున్నా యి. అయితే బెంగళూరులో జరగాల్సిన మ్యాచ్‌లు కర్ణాటక ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ క్లియరె న్స్‌పై ఆధారపడి ఉన్నాయి. మార్చి 13న ఈ కమిటీ చిన్నస్వామి స్టేడియాన్ని సందర్శించి, మ్యాచ్ నిర్వహ ణకు ఏర్పాట్లు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలిస్తుంది. పూర్తిస్థాయి మాక్ డెమాన్స్ట్రేషన్ తర్వాతే బెంగళూరు వేదికపై తుది నిర్ణయం వెలువడనుంది.

# హైదరాబాద్‌కు ఒకే ఒక్క హోమ్ మ్యాచ్ ఉండటం సమస్యే...

● **టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా**



ఐపీఎల్ 2026 ఫస్ట్ ఫేజ్ షెడ్యూల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఒకే ఒక్క హోమ్ మ్యాచ్ ఉండటం ఇబ్బంది కలిగిచే విషయమేనని టీమిండియా మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటేటర్ ఆకాశ్ చోప్రా అన్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పాటు గుజరాత్ టైటాన్స్‌కు కూడా ఒక్క హోమ్ మ్యాచ్ ఉందని తెలిపాడు. ఐపీఎల్ 2026 షెడ్యూల్‌ను బీసీసీఐ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. పలు రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో 20 మ్యాచ్‌ల షెడ్యూల్‌నే వెల్లడించింది. మార్చి 28 నుంచి ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుండగా.. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్) తలపడనుంది. ఈ ఫస్ట్ ఫేజ్ షెడ్యూల్ ఆరెంజ్ ఆర్మీ మొత్తం 4 మ్యాచ్‌లు ఆడనుండగా.. ఇందులో ఒక్కటి మాత్రమే హైదరాబాద్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. అయితే ఈ టోర్నీ ఆరంభంలోనే ఎక్కువ మ్యాచ్‌లు ఇతర వేదికల్లో ఆడాల్సి రావడం సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు సమస్యగా మారుతుందని చోప్రా అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ షెడ్యూల్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన ఆకాశ్ చోప్రా.. సన్‌రైజర్స్ మ్యాచ్‌ల గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు బ్యాటింగ్‌కు అనుకూలించే ఫ్లాట్ పిచ్‌లు అవసరం. గత సీజన్‌లో సొంత మైదానంలో కూడా వారికి ఆశించిన పిచ్‌లు దక్కలేదు. ఈ సారి పరిస్థితి మరింత భిన్నంగా ఉంది. ఆరంభంలో కేవలం ఒకే ఒక మ్యాచ్ హోమ్ గ్రౌండ్‌లో ఆడనుంది. హైదరాబాద్ దూకుడుగా సీజన్ ప్రారంభించాలంటే మంచి బ్యాటింగ్ పిచ్ అవసరం. చిన్నస్వామిలో ఆ అవకాశం ఉంటుంది.



# అర్ష్‌దీప్ సింగ్‌ను వెనకేసుకొచ్చిన గంభీర్..!

టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ మరియు మిచెల్ మధ్య జరిగిన వాగ్వాదంపై టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్.. మిచెల్‌కు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నాడు గంభీర్. మార్చి 8వ తేదీ, ఆదివారం రోజున అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య టీ20 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ 11వ ఓవర్‌ను.. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ వేశాడు. అప్పుడు క్రీజ్‌లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఉన్నాడు. ఇక అర్ష్‌దీప్ సింగ్ వేసిన రెండు బంతులను వరుసగా డారిల్ మిచెల్ సిక్సర్లుగా మలిచాడు. దీంతో అర్ష్‌దీప్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఆ తరువాత వేసిన మూడవ బంతిని మిచెల్ షాట్ ఆడగా.. బాల్‌ను అర్ష్‌దీప్ ఆపాడు. వెంటనే బాల్‌ను వికెట్ల పైకి విసరకుండా మిచెల్ పైకి విసిరాడు. దీనిపై మిచెల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఏంటి అన్నట్లుగా అర్ష్‌దీప్ సింగ్‌ను ప్రశ్నించాడు. అర్ష్‌దీప్ మాత్రం ఏమీ పట్టించుకోకుండా, కనీసం క్షమాపణ చెప్పకుండా తిరిగి తరువాత బంతిని వేసేందుకు వెళ్లిపోయాడు. అయితే.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం డారిల్ మిచెల్ వద్దకు వెళ్లి అతడికి సర్దిచెప్పాడు. అంపైర్ నచ్చజెప్పడంతో ఓవర్ పూర్తి కాగానే మిచెల్‌కు అర్ష్‌దీప్ సింగ్ క్షమాపణ చెప్పాడు. తాను కావాలని బంతిని విసరలేదని, బాల్ స్వింగ్ అయి మిచెల్‌ను తాకిందని, ఇందుకు అతడికి సారీ చెప్పినట్లు మ్యాచ్ అనంతరం అర్ష్‌దీప్ సింగ్ చెప్పాడు. అయితే ఈ విషయంపై టీమిండియా హెడ్ కోడ్ గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. దేశం కోసం ఆడేటప్పుడు ఆటగాళ్లు దూకుడుగా ఉండటం సహజమని అన్నారు. వరుసగా రెండు సిక్సర్లు కొట్టినప్పుడు బౌలర్ నుంచి ప్రతిస్పందన రావడం సాధారణమని.. క్షమాపణ చెప్పకపోయినా ఎలాంటి సమస్య ఉండదని గంభీర్ అభిప్రాయపడ్డారు. అలాగే గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగేవని, అయితే ఇప్పుడు సోషల్ మీడియా కారణంగా ప్రతి చిన్న విషయం కూడా పెద్దగా మారుతోందని గంభీర్ వ్యాఖ్యానించారు. ఇక ఈ ఘటన తర్వాత ఐసీసీ (ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్) అర్ష్‌దీప్ సింగ్‌పై మ్యాచ్ ఫీజులో 15 శాతం జరిమానా విధించింది. అదేవిధంగా ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది. అయితే గత 24 నెలల్లో ఇది మొదటి తప్పు కావడంతో అతనిపై పెద్ద శిక్ష విధించలేదు.

# తొలి వన్డేలో పాకిస్థాన్‌పై బంగ్లాదేశ్ సూపర్ విక్టరీ




టీ20 వరల్డ్ కప్‌లో సెమీస్ చేరకుండా ఇంటిముఖం పట్టిన పాకిస్థాన్ టీమ్.. ఈ సారి బంగ్లాదేశ్ చేతిలో దారుణంగా పరువు పోగొట్టుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆతిథ్య బంగ్లాదేశ్ అదిరిపోయే బోణీ కొట్టింది. బుధవారం షేర్-ఎ-బంగ్లా స్టేడియంలో జరిగిన మొదటి వన్డేలో 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. బంగ్లా బౌలర్ నహీద్ రానా నిప్పులు చెరిగే బౌలింగ్‌తో పాక్ బ్యాటింగ్ నడ్డి విరవగా.. బ్యాటింగ్‌లో తాంజిద్ హసన్ మెరుపు హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించాడు. మొదట టాస్ గెలిచిన బంగ్లాదేశ్ కెప్టెన్ మెహిదీ హసన్ మిరాజ్.. బౌలింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నిర్ణయాన్ని బౌలర్లు సరైనదని నిరూపిస్తూ బంగ్లా బౌలర్లు రెచ్చిపోయారు. టీ20 వరల్డ్ కప్ ఆడలేదనే కసిని మొత్తం తీర్చుకున్నట్లు అనిపించింది. ముఖ్యంగా యువ పేసర్ నహీద్ రానా.. అద్భుత స్పెల్‌తో పాక్ బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. పాకిస్థాన్ 30.4 ఓవర్లలో కేవలం 114 పరుగులకే కుప్పకూలింది. పాక్ జట్టులో ఫహీమ్ అష్రఫ్ (37), ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (27) మినహా ఎవరూ రెండంకెల స్కోరును దాటలేకపోయారు. స్టార్ బ్యాటర్లు మహమ్మద్ రిజ్వాన్ (10), సల్మాన్ అఘా (5) వంటి కీలక ఆటగాళ్లు విఫలం అయ్యారు. నహీద్ రానా 7 ఓవర్లలో 24 పరుగులే ఇచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టగా.. కెప్టెన్ మిరాజ్ 3 వికెట్లు తీశాడు. తస్కిన్ అహ్మద్, ముస్తఫిజుర్ రెహ్మాన్ చెరో వికెట్ తీశారు. అనంతరం 115 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్.. కేవలం 15.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ తాంజిద్ హసన్ కేవలం 42 బంతుల్లోనే 5 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 67 పరుగులతో జట్టును గెలిపించాడు.
వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ నజ్ముల్ హొస్సేన్ శాంటో 27 పరుగులు చేశాడు. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది, మహమ్మద్ వసీంలకు తలో వికెట్ దక్కింది.

# టీ20 టీమ్ కెప్టెన్‌గా సంజూ శాంసన్..

సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలుపుతో టీమిండియా సంబరాల్లో మునిగిపోయింది. మూడుసార్లు టీ20 వరల్డ్ కప్ గెలిచిన తొలి జట్టుగా భారత్ నిలవగా.. సొంతగడ్డపై టైటిల్ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు క్రియేట్ చేసింది. 2024 వరల్డ్ కప్ విజయం తరువాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్లు రిటైర్‌మెంట్ ప్రకటనతో యువ జట్టు ఎలా ఆడుతుందో అని అనుమానాలు ఉన్నా.. అన్ని ఫటాపంచల్ చేస్తూ విశ్వవిజేతగా నిలిచింది. రోహిత్ శర్మ నుంచి టీ20 పగ్గాలు అందుకున్న సూర్యకుమార్ యాదవ్.. ఇప్పటివరకు ఒక్క సిరీస్ కూడా ఓడిపోని కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. ఆసియా కప్, టీ20 ప్రపంచకప్ గెలిపించిన కెప్టెన్‌గా నిలిచాడు. ఇక భవిష్యత్ ప్లానింగ్స్ గురించి ప్రస్తుతం చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ 35 ఏళ్లు కాగా.. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్, వచ్చే వరల్డ్ కప్ (2028) నాటికి సూర్యకు 37 ఏళ్లు వస్తాయి. అప్పటివరకు టీమ్‌లో ఉన్నా.. కెప్టెన్‌గా కొనసాగుతాడా లేదా అనేది అనుమానమే. ప్రస్తుతం ఉన్న టీమ్‌లో కెప్టెన్సీ రేసులో చాలామంది పేర్లు వినిపిస్తున్నాయి. ముందు వరుసలో మాత్రం సంజూ శాంసన్ పేరు మారుమోగిపోతుంది. టీ20 వరల్డ్ కప్ సూపర్-8 ఆఖరి మ్యాచ్ నుంచి ఫైనల్ మ్యాచ్ వరకు హ్యాట్రిక్ హాఫ్ సెంచరీలతో భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌కు కెప్టెన్‌గా పని చేసిన అనుభవం ఉండడం.. టీమ్‌లో సీనియర్ ప్లేయర్ కావడంతో సూర్యకు సరైన వారసుడు సంజూనే అని మాజీలు విశ్లేషిస్తున్నారు. కొత్త కెప్టెన్సీ అంశంపై భారత మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ మాట్లాడుతూ.. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో టీమిండియా కెప్టెన్సీకి సంజూ శాంసన్ బలమైన పోటీదారుడని చెప్పాడు. సంజూకు కెప్టెన్ ఉండాల్సిన అనుభవం, అవగాహన ఉందని అన్నాడు. క్లిష్ట సమయాల్లో కూడా ఎలాంటి టెన్షన్ లేకుండా సంజూ నిర్ణయాలు తీసుకోగలడని పేర్కొన్నాడు. సూర్య తరువాత కొత్త కెప్టెన్ ఎవరు అని ఇప్పుడే చెప్పడం కష్టమైనా.. సంజూ మాత్రం ముందు వరుసలో ఉంటాడని అన్నాడు. కెప్టెన్ ప్రపంచాన్ని చూసిన వ్యక్తి అయి ఉండాలని..



బౌలింగ్‌లో మార్పులు.. సరైన ప్లేయర్లను తుది జట్టులో ఆడించడం.. ఫామ్‌లో లేని ఆటగాళ్లకు మద్దతుగా ఉండడం ఇవన్నీ ఆటలో భాగమని కెప్టెన్‌గా తెలిసి ఉండాలన్నాడు. "సంజూ కచ్చితంగా కెప్టెన్సీ రేసులో ఉంటాడని నేను భావిస్తున్నాను. సూర్య రిటైర్‌మెంటె ప్రకటిస్తే.. సంజూ ఆ స్థానాన్ని భర్తీ చేయగలడు. ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. రాజస్థాన్ రాయల్స్ ను 2022 ఫైనల్‌కు నడిపించాడు. సంజూ వయస్సు కేవలం 31 సంవత్సరాలు. టీమిండి యా తదుపరి కెప్టెన్ కావచ్చు" అని కైఫ్ చెప్పుకొ చ్చాడు. ప్రస్తుతం టీమ్‌లో ఉన్న వారిలో హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించి.. మళ్లీ తీసేశారు. వైస్ కెప్టెన్‌గా ఉన్న అక్షర్ పటేల్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు తక్కువే. మిగిలిన వారందరితో పోల్చినా.. సంజూనే బెస్ట్ ఆప్షన్‌గా కనిపిస్తున్నాడని ఇతర మాజీ ప్లేయర్లు కూడా అంటున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
నేడు తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# లుక్‌తో అంచనాలు పెంచుతున్న చైతూ



'తండేల్' సినిమా సూపర్ హిట్ తర్వాత నాగ చైతన్య కెరీర్ విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నాడని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఆయన ఎంపిక కూడా అలాగే అనిపిస్తుంది. చాలా కాలంగా ఎదురు చూస్తున్న నాగచైతన్య మూవీ అప్‌డేట్ వచ్చింది. విరూపాక్ష దర్శకుడు కార్తీక్ దండు దర్శకత్వంలో నాగ చైతన్య హీరోగా వృషకర్మ రూపొందుతున్న విషయం తెల్సిందే. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో నాగ చైతన్య లుక్ పై ఇటీవలే క్లారిటీ వచ్చింది. ఇప్పటి వరకు చైతన్యను చూడని విధంగా దర్శకుడు కార్తీక్ చూపించబోతున్నాడు. అంతే కాకుండా నాగ చైతన్య యొక్క గత చిత్రాలతో పోల్చితే ఈ సినిమా పూర్తి విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. విరూపాక్ష సినిమాకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు కార్తీక్ ఈ సినిమాను రూపొందించే పనిలో ఉన్నాడని తెలుస్తోంది. తాజాగా నాగ చైతన్య షేర్ చేసిన ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బీయింగ్ అర్జున్ అంటూ జిమ్‌లో డంబెల్స్‌తో వర్కౌట్ చేస్తున్న ఫోటోలను షేర్ చేయడంతో పాటు, ఆన్ సెట్ ఫోటోలు, సినిమాలోని లుక్ ను రివీల్ చేయడం ద్వారా నాగ చైతన్య మరోసారి సినిమా గురించి చర్చ జరిగేలా చేశాడు. అర్జున్ పాత్ర కోసం నాగ చైతన్య ఎంతగానో కష్టపడుతున్నాడు. జిమ్‌లో ఆయన వర్కౌట్స్ గంటల పాటు సాగుతున్నట్లు ట్రైనర్ చెప్పుకొచ్చాడు. ఇప్పటికే నాగ చైతన్య సిక్స్ ప్యాక్ బాడీతో చాలా ఫిట్ గా కనిపిస్తున్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా చాలా ఫిట్‌గా నాగ చైతన్య కనిపిస్తున్నాడు అంటూ ఈ ఫోటోలకు అభిమానులు తెగ కామెంట్స్ చేస్తున్నారు. నాగ చైతన్య లుక్ కి అంతా ఫిదా కావడం మాత్రమే కాకుండా వృషకర్మ సినిమాపై అంచనాలు మరింతగా పెరుగుతున్నాయి. తండేల్ సినిమా తర్వాత.. సాధారణంగా నాగ చైతన్య అనగానే ఒక సాఫ్ట్ కార్నర్ కుర్రాడు గుర్తుకు వస్తాడు. కానీ ఈ సినిమా తర్వాత మొత్తం మారబోతుంది. తండేల్‌తో కొంత వరకు తన ఇమేజ్‌ను మార్చుకున్న నాగ చైతన్య ఇప్పుడు పూర్తిగా తన ఇమేజ్ ను మార్చుకునే పనిలో ఉన్నాడట. పూర్తి స్థాయి యాక్షన్ సినిమాలు గతంలో చేసిన నాగ చైతన్య, అందుకు తగ్గ ఫిజిక్ ను ట్రై చేయలేదు. కానీ ఈసారి పాత్రలకు తగ్గట్లుగా ఫిజిక్ ను రెడీ చేసుకుంటూ, తన అభిమానులను నూటికి నూరు శాతం సంతృప్తి పరచడం కోసమే అన్నట్లుగా నాగ చైతన్య సినిమాలకు రెడీ అవుతున్న తీరు చూస్తుంటే ముచ్చటేస్తుందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. ఈ మధ్య కాలంలో నాగ చైతన్య సినిమాల సంఖ్య తగ్గించినప్పటికీ క్వాలిటీ పెంచాడనే టాక్ కూడా ఉంది. మరో వంద కోట్ల మూవీ లోడ్ కావాలి అంటే ఇంతకు మించి అన్నట్లుగా నాగ చైతన్య కష్టపడాల్సిందే అంటూ అభిమానులు మాట్లాడుకుంటున్నారు.


వృషకర్మ సినిమా నిర్మాణంలో సుకుమార్ భాగస్వామ్యం కావడంతో పాటు, ఆయన స్క్రిప్ట్ వర్క్ సలహాలు కచ్చితంగా వర్కౌట్ అవుతాయనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. విభిన్న చిత్రాలతో దర్శకుడు కార్తీక్ దండు ముందు ముందు స్టార్ దర్శకుల జాబితాలో చేరబోతున్నాడనే విశ్వాసం కూడా వ్యక్తం అవుతోంది. మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ వీడియోకు మంచి స్పందన వచ్చింది. సినిమా ఎప్పుడెప్పుడు విడుదల అవుతుందా అని అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాతో నాగ చైతన్య బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటడం ఖాయం. వంద కోట్లతో మరోసారి బాక్సాఫీస్ ను నాగ చైతన్య షేక్ చేయాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. ఈ ఫోటోలు చూస్తుంటే బాక్సాఫీస్ ను షేక్ చేసేందుకు చైతూ జిమ్ లో కసరత్తులు చేస్తున్నట్లుగా అనిపిస్తోంది.

# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్



ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్ట్స్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.

# డిఫరెంట్‌గా దీవానా మూవీ టీజర్




టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు' మరియు 'అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా' వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు.ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.

# బేబీ పింక్ లెహంగాలో ఆకట్టుకుంటున్న బేబమ్మ..




ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఎక్కువగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ను ఉపయోగిస్తూ తమ అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఒకవైపు హీరోయిన్ గా బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులకు ఎప్పటికప్పుడు చేరువలో ఉండడానికి గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహిస్తూ మరీ.. వాటిని షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మొదటి సినిమాతోనే 100 కోట్ల క్లబ్లో చేరి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.కన్నడ ఇండస్ట్రీకి చెందిన కృతి శెట్టి.. తెలుగులో సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాలో బేబమ్మ క్యారెక్టర్ లో తన పాత్రలో లీనం అయిపోయి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇందులో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా నటించారు. పైగా దర్శకుడికి, ఈ నటీనటులు ఇద్దరికీ కూడా ఈ సినిమా మొదటి సినిమా కావడం గమనార్హం . మొదటి సినిమానే అయినా అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. వంద కోట్ల క్లబ్లో చేరి మెప్పించారు. పైగా ఈ చిత్రానికి బోలెడు అవార్డులు కూడా లభించాయి. ూశ్రీంశీ =ఘుస - ఎనిమిదేళ్లుగా వేధిస్తున్నారు.. నేనేంటో చూపిస్తా -రష్మిక మందన్న! ఈ సినిమా ఇచ్చిన ఫలితం ఈమెకు వరుసగా అవకాశాలు అందించింది. అలా నానితో కలిసి శ్యామ్ సింగరాయ్, నాగచైతన్య, నాగార్జున కలయికలో వచ్చిన బంగార్రాజు సినిమాలో నాగచైతన్య సరసన నటించి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక తర్వాత ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే, అన్నగారు వస్తారు ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా మంచి విజయాన్ని అందించలేదు. కానీ ఇప్పుడు కోలీవుడ్లో బిజీ అయిపోయిన ఈమె.. మరొకవైపు అభిమానులను ఆకట్టుకోవడానికి మీడియాలో బిజీగా మారిపోయింది.

# అక్షయ్ కుమార్ భూత్ బంగ్లా టీజర్ విడుదల




బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, దర్శకుడు ప్రియదర్శన్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ హారర్-కామెడీ చిత్రం 'భూత్ బంగ్లా'. సుమారు 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా ఈ చిత్రం నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'భూల్ భులైయా' వంటి క్లాసిక్ సినిమాను గుర్తు చేస్తూ, భయం మరియు నవ్వుల మేళవింపుతో ఈ టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మంగళపూర్ అనే గ్రామంలోని 'వధుసురుడు' అనే మిస్టరీ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని టీజర్ ద్వారా చిత్ర బృందం స్పష్టం చేసింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్‌తో పాటు టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, వామిఖ గబ్బి, మిథిలా పాల్కర్ వంటి భారీ తారాగణం నటిస్తుండగా, ప్రీతమ్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల కాబోతుంది.

# ఉస్తాద్ ప్రచారంలో బిజీగా హరీష్ శంకర్



ప్రస్తుతం హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. దీనిప్రచారంలో భాగంగా దర్శకుడు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ప్రీలుక్ పోస్టర్ విడుదలైనప్పుడు వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. ప్రీలుక్ పోస్టర్‌లో హీరో వెనక నుంచి తీసిన ఫొటో ఉండటంతో అందులో ఉన్నది పవన్ కల్యాణ్ కాదు, హరీశ్ శంకరే స్వయంగా డూప్‌గా నటించారనే వార్తలు వైరల్ అయ్యాయి. టీజర్ విడుదలైన తర్వాత కూడా కొందరు ప్రేక్షకులు ఆయనే డూప్‌గా నటించారని అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ డూప్‌గా నటించలేదని స్పష్టం చేశారు. ఆ రూమర్లు చూసి తాను బాధ పడలేదని, పవన్‌తో తనను పోల్చడం, తాను ఒక స్టార్ హీరోలా కనిపిస్తున్నానని జనం అనుకోవడం తనకు సంతోషాన్నిచ్చిందని సరదాగా అన్నారు.చిత్ర పరిశ్రమలో బాడీ డూప్‌ను ఎందుకు ఉపయోగిస్తారనే విషయంపై కూడా హరీశ్ శంకర్ వివరణ ఇచ్చారు. షూటింగ్ సమయంలో హీరోలకు చిన్న గాయం తగిలినా షూటింగ్ షెడ్యూల్స్ మొత్తం అస్తవ్యస్తమవుతాయని, దీనివల్ల నిర్మాతలకు కోట్ల రూపాయల నష్టం వస్తుందని ఆయన తెలిపారు. అందుకే హీరోల భద్రతను దృష్టిలోఉంచుకుని, రిస్క్ ఎక్కువగా ఉండే సన్నివేశాల్లోనే డూప్స్‌ను వాడతారని ఆయన వివరించారు.